విశాలాంధ్ర
తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా
సోమవారం 25, డిసెంబరు 2023 8పేజీలు





99 వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జయప్రదం చేయండి

- సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి పిలుపు

విశాలాంధ్ర-తిరుపతి : జిల్లా వ్యాప్తంగా సిపిఐ 99 వ వ్యవస్థాపక దినోత్సవాన్ని వాడవాడలా ఎర్రని జెండాలు ఎగురవేసి ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం 10 గంటలకు వేదాంతపురం పంచాయతీ మార్క్స్ నగర్ లో సిపిఐ శాఖ సమావేశం సర్దార్ శివకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ శాఖ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న భారత కమ్యూనిస్టు పార్టీ ఈ దేశంలో ఆవిర్భవించిందన్నారు. భారతదేశ స్వాతంత్ర పోరాటంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కృషి ఎంతో ఉందన్నారు. కూడు గూడు గుడ్డ ప్రతి ఒక్కరికి ఉండాలని కమ్యూనిస్టు పార్టీ ఎన్నో వీరోచిత పోరాటాలు చేసిందన్నారు. నగరఅభివృద్ధిలో కమ్యూనిస్టుల పాత్ర ఎంతో ఉందని అనేక పోరాటాలు నిర్వహించి పేదవారికి ఇళ్ల స్థలాలు ఇవ్వడంలోనూ కమ్యూనిస్టు పార్టీ కీలక పాత్ర పోషించిందని ఈనాటికి తిరుపతి నగరంలో అనేక కాలనీలకు కమ్యూనిస్టుల పేర్లు ఉన్నట్లు ఆయన గుర్తు చేశారు. దేశంలో మతోన్మాద పార్టీ బిజెపి అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు పోరాటాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరచడంలో కూడా పార్టీ ముందు వరుసలో ఉందని ప్రజానీకానికి తెలియజేశారు. డిసెంబర్ 26న సిపిఐ ఆవిర్భావ దినోత్సవం వాడవాడలా ఘనంగా నిర్వహించాలని ప్రజలకు, కార్మిక వర్గానికి ఆయన పిలుపునిచ్చారు. ఈ శాఖ సమావేశంలో మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నదియా, సిపిఐ నగర కార్యవర్గ సభ్యుడు బలరాం, శాఖ కార్యదర్శి కె.రామ్మూర్తి, సూర్య, చిన్నపోన్నమ్మ, జయమ్మ, సావిత్రి, రాజశేఖర్, ప్రియ తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజు పిలుపు

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాలో సిపిఐ వ్యవస్థాపన దినోత్సవం ఘనంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు పిలుపునిచ్చారు.భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందే 1925 డిసెంబర్ 26 తేదీన భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి ఆనాటి నుండి భూమికోసం భుక్తి కోసం సమ సమాజ స్థాపనకోసం అన్ని వర్గాల ప్రజల పక్షాన ,కార్మికుల, రైతులు పక్షాన అండగా ఉంటూ వారి సమస్యల పైన రాజీలేని పోరాటం చేస్తూ అనేక ఒడి దుడుకులను తట్టుకొని భారతదేశంలోని బడుగు, బలహీన వర్గాల, వెనుకబడిన వర్గాల పై జరుగుతున్న అన్యాయాలను నిలదీస్తూ వారికి అండగా నిలబడి పోరాటం కొనసాగిస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ 99వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి పార్టీ శాఖల్లో నగరం, పట్టణ, మండలాల్లో ఎర్రజెండాలు ఆవిష్కరించాలని ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ప్రతిజ్ఞ చేయాలని వివరించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి క్రైస్తవ సోదరి, సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాలు ఉధృతం:ఎస్టీయూ

విశాలాంధ్ర -చిత్తూరు :విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఇప్పటికైనా సానుకూలంగా స్పందించకపోతే తీవ్ర ఉద్యమాలు తప్పవని, ఎస్.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మోహన్ స్పష్టం చేశారుఆదివారం చిత్తూరు స్థానిక ఎస్.టి.యు.జిల్లా కార్యాలయంలో, చిత్తూరు డివిజన్ పరిధిలోని సంఘ మండల శాఖల కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఇచ్చిన హామీల అమలు చేయాలని అడిగితే,అణిచివేత చర్యలకు పాల్పడడం తగదన్నారు. జీతాలనుండి నెల నెలా పొదుపు చేసుకున్న పి.ఎఫ్, ఎ.పి.జి. ఎల్. ఐ మొత్తాల వివరాలు కూడా బహిర్గతం చేయకపోవడం దారుణమన్నారు ఎస్.టి.యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటా మోహన్ మాట్లాడుతూ, హేతుబద్ధీకరణ పేరుతో టీచరు పోస్టులు కుదించడం వలన విద్యార్థులకు,టీచర్లకు ఒత్తిడి తీవ్రంగా పెరిగిందని పేర్కొన్నారు. ఆంగ్లం తో పాటు తెలుగు మాధ్యమం కొనసాగించాలని, డీఎస్సీ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు ఎస్.టి.యు జిల్లా ఆర్థిక కార్యదర్శి మదన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, 77 సంవత్సరాల ఉద్యమ చరిత్ర కలిగిన ఎస్.టి.యు వజ్రోత్సవాలు,జనవరి 12,13 తేదీల్లో కర్నూలు లో జరుగుతాయని తెలిపారు.అనంతరం చిత్తూరు డివిజన్ లోని మండల శాఖల నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

రాష్ట్ర అభివృద్ధి జగనన్నకే సాధ్యం:రోజా

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్ :ఆంధ్రరాష్ట్ర అభివృద్ధి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే సాధ్యమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజనసర్వీసుల క్రీడాశాఖ మంత్రి ఆర్.కె.రోజా అన్నారు. ఆదివారం నగరి మున్సిపల్ పరిధిలోని 6, 16, 26, 27వ వార్డులలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గుర్తించిన పనులకు అక్షరాల రూ1.00కోటి రూపాయల గడపగడపకు మన ప్రభుత్వం నిధుల ద్వారా సిమెంట్ రోడ్డు మరియు డ్రైనేజ్ అభివృద్ధి పనులకు భూమి పూజ ఆదివారం చేశారు. త్వరగా రోడ్డు, కాలువ పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు తన వద్దకు తీసుకువచ్చిన రోడ్డు, మురుగు కాలువల సమస్యను పరిష్కరించడం జరుగుతోందన్నారు. ప్రతి గడపకు వెళ్లి సంక్షేమం అందిందా, ఏవైనా సమస్యలున్నాయా అని కనుగొని ప్రజలకు అవసరమైన వారు సూచించే పనులకే ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులు చేస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనే అన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి ఆధార్కార్డు జగనన్న ప్రభుత్వమన్నారునియోజకవర్గానికి తొలి మహిళా ఎమ్మెల్యేగా తొలి మహిళా మంత్రిగా గుర్తింపు పొంది నేడు ప్రజలకు సేవచేస్తున్నానంటే అది నగరి ప్రజల ఆశీస్సులే అని అదే ఆశీస్సులతో 2024లో తనకు హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు ఈ సందర్భంగా నగరి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ లు కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు అధికారులు వైఎస్ఆర్సిపి ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేదరికమే కొలమానంగా అభివృద్ధి సంక్షేమం : మంత్రి పెద్దిరెడ్డి

విశాలాంధ్ర - చౌడేపల్లి : చౌడేపల్లి రాష్ట్రంలో పేదరికమే కొలమానంగా అభివృద్ధి సంక్షేమం జరుగుతోందని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు ఆదివారం మండలంలోని రూ 13 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు పుంగనూరు నియోజకవర్గంలో 30 ఏళ్ల అభివృద్ధిని నాలుగేళ్లలోనే ప్రజలు చెవి చూశారని ప్రతి ఇంటికి కుళాయి సౌకర్యం కల్పిస్తామని ఆయన అన్నారు మారుమూల గ్రామానికి సైతం తారు రోడ్డు నిర్మితమైందని ఆయన గుర్తు చేశారు గతంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని అభివృద్ధి కార్యక్రమాలు ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వం అనేక పథకాలు రూపొందించి అమలు చేస్తోందని మేనిఫెస్టోలో చెప్పిన విధంగా గతంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టలేదు అన్నారు నాణ్యమైన విద్యుత్తును అందించేందుకే సబ్ స్టేషన్ లో నిర్మాణాలు చేపడుతున్నట్లు వివరించారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పుంగనూరు అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ ఉందని అదే క్రమంలో నియోజకవర్గ అభివృద్ధి ప్రజా సంక్షేమం రెండు కళ్ళు ల ముందుకు సాగుతున్నామని ఆయన అన్నారు అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అంకితం చేశారుపరికిదొన, గడ్డంవారిపల్లి, కోటూరు, వెంగళపల్లి, 29.ఎ చింత మాకులపల్లి, కొండయ్యగారిపల్లి, చారాల, దుర్గసముద్రము, దాదేపల్లి, ఎ. కొత్తకోట లలో (ఒక్కొక్కటి రూ.5 లక్షలతో) 10 ఆర్.ఓ.ప్లాంట్ లనుకొండామర్రి, బిల్లేరు, దుర్గసముద్రములలో (ఒక్కొక్కటి రూ.320.00 లక్షలతో) 3 విద్యుత్ సబ్ స్టేషన్ లను వెంగళపల్లి, కాటిపేరి, లద్దిగం, 29-ఎ-చింతమాకులపల్లి లలో (ఒక్కొక్కటి రూ.23.94 లక్షలతో) 4 రైతు భరోసా కేంద్రలనుకాటిపేరి, 29.ఎ చింతమాకులపల్లి, చౌడేపల్లి, దుర్గసముద్రము లలో (ఒక్కొక్కటి రూ.20.80 లక్షలతో) 4 వై.యస్.ఆర్. హెల్త్ సెంటర్ లను గడ్డం వారి పల్లి లో రూ.17.5 లక్షలతో బి.యం.సి.యు నులద్దిగం లో రూ.16.00 లక్షలతో డిజిటల్ లైబ్రరీ ను పెద్ద ఎల్లకుంట్లలో రూ.43.80 లక్షలతో గ్రామ సచివాలయాలను మంత్రి ప్రారంభించారుఈ కార్యక్రమంలో జెడ్పీ సి ఈ ఓ ప్రభాకర్ రెడ్డి, ఎస్పీడీసీఎల్ ఎస్ ఈ కృష్ణారెడ్డి,డి పి ఓ లక్ష్మి , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీ కృష్ణమండల పరిషత్తు అధ్యక్షులు గాజుల రామమూర్తి,జెడ్పీ టిసి నడింపల్లి దామోదర రాజు, బోయకొండ గంగమ్మ పాలక మండలి చైర్మన్ నాగరాజు, మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు ఆర్.నరసింహులు,సుధాకర్ రెడ్డి, తహసిల్దార్ మాధవరాజు, మండల పరిషత్తు అభివృద్ధి అధికారి జి. సుధాకర్, వైకాపా మండల అధ్యక్షుడు కూరపర్తి అంజిబాబు రాష్ట్ర వైకాపా వాణిజ్య విభాగ సహాయ కార్యదర్శి మంజునాథ్ విజయ వాణి సంస్థల అధినేత నాయన సుధాకర్ మూర్తి మండల సచివాలయాల కన్వీనర్ రుక్మిణమ్మ బి కే జి మాజీ చైర్మన్ మిద్దింటి శంకరనారాయణ రాష్ట్ర యువకాకునాడు అధ్యక్షుడు మిద్దింటి కిషోర్ బాబు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కళ్యాణ భరత్ ఎంపీటీసీలు తొండా శ్రీరాములు రూపా రేఖ కరణం వారి పల్లి గిరి హరీష్ రాయల్ శ్రీరామ్ భరత్ వరుణ్ మండలంలోని సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పెద్దిరెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

ప్రతి అధికారి తన సర్వీసులో గొప్ప పనులు చేసి

బెంచ్ మార్క్ పొందాలి : కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి కొత్త జిల్లాగా ఏర్పడిన తర్వాత మొదటి జాయింట్ కలెక్టర్ గా డీకే బాలాజీ విధుల్లో చేరడం 20 నెలల కాలంలో ఎన్నో పరిష్కారాలు చూపించారని జిల్లా కలెక్టర్ కె వెంకట రమణారెడ్డి అన్నారు.ఆదివారం ఉదయం స్థానిక కలెక్టరేట్లో గతంలో తిరుపతి జేసీగా విధులు నిర్వహించి ఆరోగ్యశ్రీ సీఈఓ గా బాధ్యతలు చేపట్టిన డీకే బాలాజీ వారికి జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు సిబ్బంది వీడ్కోలు సభ ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ , డి ఆర్ ఓ పాల్గొని ఘనంగా సన్మానించి వీడ్కోలు తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవితంలో గుర్తుండిపోయేది అధికారిగా విధులు నిర్వహించిన చోట గొప్పగా పని చేసి ఒక బెంచ్ మార్క్ ఏర్పాటు చేసి ప్రజలకు , ప్రభుత్వ అధికారులకు సూచనలు ఇస్తూ అనుకున్న పనులను త్వరితగతిన పూర్తి చేయడం వంటివి చేపట్టడంలో డీకే బాలాజీ ముందు వరుసలో ఉన్నారని కొనియాడారు. తాను పని చేసిన 20 నెలల కాలంలోనే రీ సర్వే సాదా బైనమా, సివిల్ సప్లై, నేషనల్ హైవేస్ వంటి వాటిలో తన ప్రతిభను చూపించి

2వ

బెంచ్ మార్క్ పొందాలి : కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి) సంవత్సరాలు రెవెన్యూ శాఖలో పనిచేసినా రెవెన్యూ శాఖపై పూర్తి అవగాహన రావడం కష్ట సాధ్యమని అలాంటిది తిరుపతి నగరంలో దాదాపు 60, 70 సంవత్సరాల పైగా పెండింగ్ లో ఉన్న ఇళ్ల రిజిస్ట్రేషన్ 20 వేల ఇళ్లకు పైగా పరిష్కారం చూపించారని ఇది గొప్ప విషయం అన్నారు. డికే బాలాజీ, సీఈఓ ఆరోగ్యశ్రీ మాట్లాడుతూ.. తిరుపతి జిల్లాలో జాయింట్ కలెక్టర్ గా భగవంతుని ఆశీస్సులతో అనేక సమస్యలకు పరిష్కారం చూపగలిగానని ప్రతి ఒక్కరికి వీడ్కోలు సభ అన్నది ఒక ఎమోషనల్ అని అన్నారు. తిరుపతి నగరంలో చాలా గృహాలు రిజిస్ట్రేషన్లు జరగటం లేదని ఫిర్యాదులు అందడంతో పెద్దలు జిల్లా కలెక్టర్ వారిని సంప్రదించానని ఆయన ఇచ్చిన సమాధానంతోనే పరిష్కారం దొరికిందని అన్నారు. జిల్లా కలెక్టర్ విశాఖపట్నం జాయింట్ కలెక్టర్ గా విధులు నిర్వహించిన సమయంలో లక్ష ఇళ్లకు పైగా హక్కులు కల్పించగలిగామని తెలిపారని వెతికితే పరిష్కారం దొరకపోదని అన్నారని ఆ స్ఫూర్తితోనే నేడు రెవెన్యూ సిబ్బంది సహకారంతో దిగ్విజయంగా పరిష్కారం చూపి పనిచేయగలిగానని వివరించారు. సాదా బైనామ భూముల పరిష్కారం, చుక్కల భూములపై దృష్టి పెట్టి పరిష్కరించామని ఇలా చేయడం వల్ల రీ సర్వేలో ఇబ్బందులు తగ్గాయని అన్నారు. జాతీయ రహదారులకు సంబంధించి పనబాకం వద్ద, అలాగే రేణిగుంట - నాయుడుపేట రహదారుల్లో సమస్య పరిష్కారాలలో చూపగలిగామని ఇవన్నీ భగవంతుని ఆశీస్సులతో, ప్రోటోకాల్ విధులతో పాటు నిర్వహిస్తూ పూర్తి చేయగలిగామని అన్నారు.డి ఆర్ ఓ పెంచల కిషోర్ మాట్లాడుతూ జెసి గా పలు ప్రభుత్వ కార్యక్రమాలు, రెవెన్యూ, రీసర్వే తదితర ప్రాధాన్యత అంశాలను సమర్థవంతంగా అమలు చేసి పురోగతి సాధించుటలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. రాబోవు కాలంలో మరిన్ని పదోన్నతులతో మరిన్ని సేవలు అందించాలని కోరుకుంటున్నానని తెలిపారు. జిల్లా అధికారులు, ఆర్డీఓ లు, మండల అధికారులు జెసి సేవలను కొనియాడుతూ వారిని స్ఫూర్తిగా అందరూ అలవర్చుకోవాలని తెలిపారు.ఈ ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో కలెక్టరేట్ రెవెన్యూ అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని కళల్లో రాణించాలి

విశాలాంధ్ర - పలమనేరు : విద్యార్థులు అన్ని కళల్లో రాణించి నప్పుడే వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి. తులసి నాదం నాయుడు అన్నారు. ఆదివారం గంగవరం ఉన్నత పాఠశాలలో పలమనేరు బాలోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పిల్లలు వివిధ రకాల పోటీల్లో పాల్గొన్నప్పుడే వారిలో పోటీతత్వం అలవాటుడుతుందన్నారు. బాలోత్సవ కమిటీ కార్యదర్శి యుగంధర్ బాబు మాట్లాడుతూ.... పలమనేరు చరిత్రలో మొదటిసారి1200 మంది పిల్లల్లో నాలుగు విభాగాలలో 12 రకాల పోటీలు నిర్వహించామన్నారు. ప్రతి విభాగంలోనూ 5 మంది చొప్పున మొత్తం 200 మందికి జ్ఞాపికలు ప్రశంస పత్రాలు పుస్తక బహుమతులు అందించారు. పాల్గొన్న వారందరికీ ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు చేసిన శాస్త్రీయ నృత్యాలు ఏక పాత్రాభినయాలు వేషధారణ తదితర అంశాలు బాగా ఆకట్టుకున్నాయి. జాయినింగ్ ది డాట్స్ సంస్థ అధినేత ధనుంజయ, శ్రీపురం సీతారామయ్య, నరేంద్ర,సుదర్శన్ చారి, పుష్ప,వాణి, దీప, మేనక,గురుమూర్తి, దేవ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరుశురాం, దయానందం చంద్రశేఖరయ్య, గిరిధర్ మూర్తి,సిద్ధార్థ,వీరభద్ర గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

హర్షిత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు

విశాలాంధ్ర- రామచంద్రాపురం : చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు, తుడాచైర్మన్, చంద్రగిరి వై ఎస్ ఆర్ సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తమ్ముడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి రామచంద్రాపురం మండల కన్వీనర్ ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా తుమ్మల గుంట లోని తెలుగుతల్లి విగ్రహం వద్ద చేరుకున్నవైఎస్ఆర్ సిపి నాయకులు అనంతరం భారీ ర్యాలీగా బయలుదేరి ఎమ్మెల్యే నివాసం చేరుకుని హర్షిత్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలవతో ఘనంగా సన్మానించారు అనంతరం భారీ కేక్ కట్ చేసి హర్షిత్ కు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు అందజేశారు ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అండగా నిలిచి అభివృద్ధి కి బాటలు వేసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆయన అడుగుజాడల్లో తండ్రి బాటలో నడిచి నిరంతరం ప్రజాసేవ చేసే శక్తిని ప్రసాదించాలని ఆ భగవంతుని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు వల్లేటి డిల్లి భానుకుమార్ రెడ్డి,డివిజనల్ అధ్యక్షులు పాలపర్తి బాబు యాదవ్, ముచ్చేలి భాస్కర్ రెడ్డి, తాతిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపిటిసిలు కొట్టే చంద్రశేఖర్ రెడ్డి, ఎద్దుల రాజేష్, భాస్కర్ రాయలు, కొట్టే వేణునాథంరెడ్డి, శేషాద్రి రెడ్డి,నెల్లేపల్లి వెంకటేష్, మురళి, జ్యోతి, కవిత,పి భారతి,కుమార్, వైఎస్ఆర్ సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఈఎస్ఐ ఆసుపత్రిలో తనిఖీ చేసిన కేంద్ర ప్రభుత్వ కార్మిక శాఖ కార్యదర్శి

విశాలాంధ్ర- తిరుపతి : ఈ.ఎస్.ఐ.ఆసుపత్రి లో అందుతున్న వైద్య సేవల పై రోగుల నుండి "ఆరా తిరుపతి నగరంలోని కార్మిక రాజ్య బీమా (ఈ. ఎస్. ఐ) ఆసుపత్రిని ఆదివారం కేంద్ర ప్రభుత్వ కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఆర్తి అహుజ సందర్శించి వివిధ విభాగాలను తనిఖీ చేశారు. ఆసుపత్రి లోని అత్యవసర విభాగం, ఆపరేషన్ థియేటర్లు, మహిళా, పురుషుల ఇన్ పేషెంట్ వార్డ్స్, ఓ.పి. విభాగం, ల్యాబ్, ఫిజియో థెరపి, స్టోర్ లను తనిఖీ చేసి పేషంట్ల రికార్డును పరిశీలించారు. వార్డ్స్ లో చికిత్స పొందుతున్న రోగుల నుండి వైద్య సేవల కోసం ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తున్నారా? అని ఆరా తీశారు. 2021 లో గడువు ముగిసిన సర్జికల్, ల్యాబ్, డ్రెస్సింగ్స్ వంటి ఈ. ఎస్. ఐ. సి. రేట్ కాంట్రాక్టు బుక్స్ పునరుద్ధరణ చేయాలని, రేబిస్ వ్యాకిన్, టెటనస్ వ్యాకిన్, మెట్రోనిడాజోల్ వంటి ముఖ్యమైన మందులు, కిడ్నీ రోగుల రెండు లీటర్ల డయాలిసిస్ బ్యాగులు రేట్ కాంట్రాక్టు బుక్ లో చేర్చాలా చూడాలని ఆసుపత్రి డాక్టర్స్ ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి ఆర్తీ అహుజ ను కోరారు. గత కొన్నేళ్లుగా పనిచేయని పలు ల్యాబ్ పరికరాలు, స్కానింగ్ మిషన్ వివరాలును కార్యదర్శి తీసుకొన్నారు.ఈ సమావేశంలో ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. కె. శ్రీధర్ తో పాటు ఏపీ, తమిళనాడు ఈ. ఎస్. ఐ. కార్పొరేషన్ రాష్ట్ర రీజినల్ డైరెక్టర్ లు ఎ.వేణుగోపాల్, జి. వి. కిరణ్ కుమార్, తిరుపతి ప్రాంతీయ కార్యాలయ అధికారులు రాధాకృష్ణ, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బాబు పర్యటన కు తరలిరండి: తెదేపా నేతల పిలుపు

విశాలాంధ్ర - రామకుప్పం : తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు కుప్పం నియోజకవర్గ శాసనసభ్యులు నారా చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గమైన కుప్పం లో మూడు రోజుల పర్యటన నిమిత్తం ఈనెల 29 న మండలానికి రానున్న సందర్భంగా మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా ఎత్తున తరలి వచ్చి ఆయన పర్యటనను విజయవంతం చేయాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి మరియు ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునస్వామి పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో ని సుబ్రహ్మణ్యం స్వామి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ మండల 29 న రామకుప్పం పర్యటన నిమిత్తం రానున్నారని తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున తరలి రావాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సీతాపతి , రామకృష్ణప్ప , మరియు తెదేపా నాయకులు టీవీ రవి, చలపతి, చిన్నికృష్ణ, శ్రీనివాసులు రెడ్డి, పత్ర నారాయణాచారి , విజయ్ కుమార్ రెడ్డి, సలాం సాబ్, నియాజ్ అహ్మద్, ఆదిల్ బాషా, వెంకట రమణ, మంజునాథ్, మరియు తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణంలోని ఎస్ ఆర్ ఎస్ ప్రభుత్వ జడ్పీ హైస్కూల్, నందు 1985 -86 సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థినీ, విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శ్రీనివాస బీఈడీ కళాశాల లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆనాటి జ్ఞాపకాలను నేడు నెమర వేసుకొని ఒకే వేదికపై అందరు చేరారు. 36 సంవత్సరాల తరువాత ఒకరిని ఒకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమ నిర్వాహకులుగా మధు, చంద్రమౌళి, బాలాజీ, లక్ష్మీ, రేవతి, మురళి, ఎబ్బారు మోహన్ నిర్వహించారు.

చంద్రబాబు నాయుడు పర్యటన విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-గుడుపల్లి: గుడిపల్లి మండల పరిధిలోని శ్రీ ప్రసన్న రాళ్ల గంగమ్మ దేవాలయం నందు ఆదివారం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ సర్వసభ సమావేశంలో భాగంగా తెలుగుదేశం పార్టీ తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ మన ఆరాధ్య దైవం శ్రీ నారా చంద్రబాబు నాయుడు 28వ తేదీ గురువారం నాడు గుడిపల్లి మండలంలో పర్యటిస్తున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలకాలని తెలిపారు. రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కన్వీనర్ జి.మునిరాజు మాట్లాడుతూ గుడిపల్లి మండలం అంటే శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ప్రత్యేక అభిమానమని,గుడిపల్లి మండల పర్యటనలో భాగంగా ఎన్నోసార్లు గుడిపల్లి నా గుండె అని ఆయన ఎన్నో సందర్భాల్లో తెలియజేశారు. కాబట్టి మండల పరిధిలోని ప్రతి ఒక్క కుటుంబ సభ్యులు, తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనిపిలుపునిచ్చారు.అలాగే రాబోయే రోజులలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ కలిసి గుడిపల్లి మండలంలో కార్యక్రమాలు నిర్వహించే దానిపై విధివిధానాలను చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ మెంబర్ ఆర్.చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు టి.ఎం.బాబు, మండల వన్నెకుల క్షత్రియ అధ్యక్షులు శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి భానుమూర్తి, వాసు, జనసేన నాయకులు అమీర్, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ వెంకన్న ఆలయంలో భక్తుల అవస్థలు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నారాయణ వనం మండల కేంద్రంలోని తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఆధ్వర్యంలో టిటిడి శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి నారాయణవనంలో ఆదివారం వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని భక్తులు క్యూ లైన్ లో పడిగాలింపులు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ద్వాదశి ఉత్తర వాకిలి ప్రవేశానికి పోటెత్తిన భక్తులు వ్యాయిలు ప్రజాసానికి పోటెత్తిన భక్తులు కల్యాణ వెంకన్న ఆలయం ఆలయాల్లో భక్తులు తోపులాటలు వృద్దులు పిల్లలు చాలా ఇబ్బందికి గురయ్యారు కనీసం సౌకర్యం కల్పించాలని టిటిడి అధికారులు వెంకటేశ్వర్ల భక్తులపై చిన్న చూపు చూపుతో సెక్యూరిటీ గార్డ్ తులని కసుకుంటూ తోపులాట చేస్తూ అడుగడుగున ఇబ్బంది పద్దారు సుమారుగాలి సోపు ఇలా చేయడంతో వందల మంది భక్తులు క్యూ లైన్లో నిలబడి వైకుంఠ ద్వాదశి చూడకుండా ఎంతో నిరక్షంతో వెన్నుతిరిగారు కళ్యాణ వెంకన్న అధికారులకి అందరూ ఒకేలాగా సమానంగా దేవుని చూసే విధంగా ఉండాలి దేవుడు దగ్గర ఎవరు రాకమెండో అవసరం లేదని కొంతమంది భక్తులు వాపోతున్నారు ఇప్పటికైనా దేవస్థాన తప్పక స్పందించి నారాయణ వనం కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో విధి విధానాలు నిర్వహిస్తున్న అధికారుల పైన తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

బిసిలకు చంద్రన్న భరోసా: నాయి బ్రాహ్మణ సాధికార సమితి

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి యొక్క అరాచక పాలనలో తమ మాన ప్రాణాలను కోల్పోతున్న కోట్లాది మంది బిసి లకు భరోసా ఇవ్వటానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కంకణబద్ధులై ఉన్నారని తెలుగుదేశం పార్టీ నాయీ బ్రాహ్మణ సాధికార సమితి శ్రీకాళహస్తి నియోజకవర్గ కన్వీనర్ పైడిపూల.నాగూరయ్య పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బిసి వర్గాలలో చైతన్యం కలిగించడానికి తెలుగుదేశం పార్టీ చేపట్టిన బిసి భరోసా బాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం శ్రీకాళహస్తి నియోజకవర్గ నాయీ బ్రాహ్మణ సాధికార సమితి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని నాయీ బ్రాహ్మణ కుటుంబ సభ్యులను కలిసి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో బిసి లకు జరుగుతున్న అన్యాయాలను తెలియజేస్తూ ముద్రించిన కరపత్రాలను పంచి పెట్టారు.స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడి, వారి ఎదుగుదలకు కృషి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు మరియు నారా చంద్రబాబు నాయుడు కి మాత్రమే దక్కుతుందని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు కార్యదర్శి ఈదర శ్రీనివాసులు పేర్కొన్నారు.లక్షలాది మంది నాయీ బ్రాహ్మణులు తమ సాంప్రదాయిక కుల వృత్తిని నిర్వహించుకునే క్షౌరశాలలకు ఉన్న విద్యుత్ రాయితీ సదుపాయాన్ని తొలగించి, కేవలం పదివేల రూపాయలు ఇచ్చి నాయీ బ్రాహ్మణులకు ఆర్థికపరంగా తీరని అన్యాయం చేశాడని నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం,ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు కోట చంద్రశేఖర్ ఆరోపించారు.క్షౌర వృత్తి పై ఆధారపడి జీవించే లక్షలాది నాయీ బ్రాహ్మణ కుటుంబాలకు ఉపాధి అవకాశాలు ప్రమాదంలో పడేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోకి బహుళజాతి సంస్థలకు అనుమతిస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలనకు చివరి రోజులు దగ్గర పడ్డాయని కోట చంద్రశేఖర్ హెచ్చరించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి సభ్యునిగా నాయీ బ్రాహ్మణులకు అవకాశం కల్పిస్తానని తను పాదయాత్ర చేస్తున్న సమయంలో జగన్మోహన్ రెడ్డి తమకు ఇచ్చిన హామీని నెరవేర్చకుండా నమ్మకద్రోహం చేశాడని తెలుగుదేశం పార్టీ నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు కడివేటి వీరరాఘవులు ఆరోపించారు.ఈ కార్యక్రమంలో సాధికార కమిటీ నియోజకవర్గ కో కన్వీనర్ యాకశిరి కృష్ణమూర్తి,అన్నవరపు గోపి, ఆవులపాటి. యుగంధర్, శంకర్, నరసింహులు,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలు పెంచి పేదల నడ్డివిరుస్తున్న వైసీపీ సర్కారు

విశాలాంధ్ర – పలమనేరు : విద్యుత్ చార్జీలు పెంచి పేదల నడ్డివిరుస్తున్న వైసీపీ సర్కారుకు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని పట్టణ భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు అబ్బూరి తాతయ్యతెలిపారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా అధ్యక్షులు జగదీష్ నాయుడుతో కలిసి ఆయనధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో ఏప్రభుత్వం చేయని విధంగా రాష్ట్రంలోని వైసీపీప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండీ ఇప్పటివరకూ 8సార్లు భారీగా విద్యుత్ చార్జీలు పెంచిందన్నారు.పేదవారికి ప్రతి నెలా కరెంటు బిల్లులు వందల్లో వచ్చేదనికానీ ఇప్పుడు వేలాది రూపాయలు వస్తున్నాయనిదీనివలన పైస్థాయి నుండీ క్రింద స్థాయి ప్రజలవరకూ బిల్లులు కట్టలేక చితికిపోతున్నారన్నారు. ఇప్పటికైనా పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించక పోతే రానున్న ఎన్నికల్లో ఈ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆయన ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ కొంగాటం విజయ్ లతో పాటుబీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎం.వి.ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థుల విజయకేతనం

విశాలాంధ్ర – పలమనేరు : ఎస్వీ యూనివర్సిటీ 23వ తేదీ విడుదల చేసిన డిగ్రీ నాలుగవ సెమిస్టర్ ఫలితాలలో పలమనేరు ఎం.వి.ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో అత్యుత్తమ ఉత్తీర్ణతా శాతాన్ని అత్యధిక మార్కులను సాధించారు. అందులో బీఎస్సీ విభాగము నందు అఫ్రీన్ (9.41)హిందు (9.29)సాదియా (8.94)లావణ్య (8.92) బీకాం విభాగము నందు కమర్ తాజ్ (8.59) చందన (8.54) బి.బి. ఏ విభాగము నందు జ్ఞాన ప్రసూన (8.63) అంజుమ్ ఆరా (8.60) ప్రీతి(8.60)లు యూనివర్సిటీ స్థాయిలో అత్యుత్తమ స్థానాన్ని సాధించారని ఎం వి ఆర్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రమోద్, డైరెక్టర్ కిషోర్ కుమార్ తెలిపారు.

తుమ్మలగుంటకు తరలివచ్చిన భక్తులు

శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామిని దర్శించి తరించిన భక్తులు - శాస్త్రోక్తంగా చక్రత్తాళ్వార్ కు చక్రస్నానం ఏర్పాట్లను పర్యవేక్షించిన తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర –తిరుపతి రూరల్ :తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామిని వైకుంఠ ద్వాదశి పర్వదినాన భక్తులు దర్శించుకుని తరించారు.ఆదివారం ఉదయం నుంచి భక్తులు తరలి వచ్చారు.ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు నిరంతరాయంగా తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. వైద్య సదుపాయాలను కూడా అందుబాటులో ఉంచారు. పోలీసులు కూడా వాహన పార్కింగ్ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. శాస్త్రోక్తం.. చక్రస్నానం వైకుంఠ ద్వాదశి పర్వదినాన తుమ్మలగుంట ఆలయం ఎదుట ఉన్న కోనేరులో శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్‌కు శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. అంతకుముందు అర్చకులు వేడుకగా తిరుమంజనం నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన భక్తులకు దర్శనభాగ్యం కల్పించిన క్రమంలో సకల దోష నివృత్తికై చక్రత్తాళ్వార్‌కు చక్రస్నానం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని ఆలయ ప్రధాన అర్చకులు అనంతాచార్యులు తెలిపారు.

క్రిస్టమస్ వేడుకలకు ఏర్పాట్లు

విశాలాంధ్ర – బుచ్చినాయుడు కండ్రిగ :- మండలంలో 28 పంచాయితీలలో క్రైస్తవ మిషనరీలు ఆదివారం క్రిస్మస్ వేడుకలకు చర్చి మందిరాలు క్రిస్మస్ పండగ సందర్భంగా పలుచర్చ్‌లు అందంగా ముస్తాబయ్యాయి. ఆదివారం రాత్రి చెట్టు పై ఆరాధన విశిష్టతపై దైవ ప్రసంగాలతో క్రిస్మస్ పండుగ వాతావరణం కొనసాగించుటకు శాంతా క్లాస్ ప్రవేశ దారిలో ప్రతి ఇంటికి వెళ్లి ఏసు ప్రభువు జన్మ సువార్తను ప్రకటిస్తారు సోమవారం నిర్వహించే క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకునేందుకు క్రైస్తవులు ఏర్పాట్లు చేస్తున్నారు. చర్చ్‌లను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆరాధన క్రమాలు జరుగుతాయి చెట్టు చర్చ్ లైటింగ్స్‌తో పాటు పలు చర్చ్‌లు దగదగ మెరిసిపోతున్నాయి. ఇదిలా ఉంటే చర్చ్‌లలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఇప్పటికే ఘనంగా జరుపుకున్నారు.అర్ధరాత్రి నుంచే వేడుకలు,క్రైస్తవ ప్రార్థనా మందిరాలు నూతనశోభను సంతరించుకున్నాయి, ఈసీఐ, మరనాత,సీఎస్ఐ, బెతస్థ, చర్చిల తోపాటు పలు చర్చిలు విద్యుద్దీపాలతో వెలిగిపోతున్నాయి. పండుగ ముందు రోజే రాత్రి నుంచే దారులన్నీ వెలుగులు విరజిమ్ముతున్నాయి. అర్ధరాత్రి నుంచే వేడుకలు ప్రారంభమయ్యాయి. ప్రార్థనా మందిరాలు ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లుతున్నాయి. ఆయా చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు, మతపెద్దల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు జరుగుతాయి.

మండల వైసీపీ యూత్ అధ్యక్షుడిగా యశ్వంత్ రెడ్డి

విశాలాంధ్ర – రామకుప్పం : మండల వైసీపీ యూత్ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన యశ్వంత్ రెడ్డి నియమితులైనట్లు చిత్తూరు జిల్లా వైసీపీ సమన్వయకర్త చిత్తూరు జిల్లా ఎంఎల్సీ భరత్ తనను నియమించినట్లు యశ్వంత్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ అధిష్టానం తనపై నమ్మకంతో ఇచ్చిన యూత్ ప్రెసిడెంట్ పదవికి శాయ శక్తుల కృషి చేస్తానని పార్టీ కి అధిష్టానానికి న్యాయం చేస్తానని అదేవిధంగా తనపై నమ్మకంతో తనకు యూత్ పదవిని నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు అనంతరం రాష్ట్ర విద్యుత్ మరియు భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి చిత్తూరు జిల్లా ఎంఎల్సీ భరత్ ఎంపీ రెడ్డప్ప రెస్కో చైర్మన్ సంధిల్ మరియు మండల వైసీపీ అధ్యక్షుడు బాబురెడ్డి కో కన్వీనర్ చంద్రారెడ్డి ఎంపీపీ సుబ్రహ్మణ్యం సర్పంచుల సంఘం అధ్యక్షులు మురళి మరియు వైకాపా కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

తెప్పలపై శ్రీ సోమస్కందమూర్తి కటాక్షం

విశాలాంధ్ర– తిరుపతి : తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామి తెప్పోత్సవాల్లో భాగంగా మూడో రోజు ఆదివారం రాత్రి శ్రీ సోమస్కందమూర్తి అభయమిచ్చారు.సాయంత్రం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు తెప్పోత్సవం కన్నులపండుగగా జరిగింది. విద్యుద్దీపాలతో అందంగా అలంకరించిన తెప్పపై ఆశీనులైన శ్రీ సోమస్కందమూర్తి కపిలతీర్థం పుష్కరిణిలో ఐదు చుట్లు తిరిగారు. పెద్ద ఎత్తున హాజరైన భక్తులు స్వామివారికి కర్పూర నీరాజనాలు అందించారు. ఈ సందర్భంగా టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు భక్తి సంకీర్తనలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ దేవేంద్ర బాబు, ఏఈవో శ్రీ సుబ్బరాజు, సూపరింటెండెంట్ శ్రీ భూపతి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు శ్రీ రవికుమార్, శ్రీ బాలకృష్ణ, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో మహారాష్ట్ర ఎంపీ శ్రీకాంత్ షిండే

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని ఆదివారం మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండే కుమారుడు, పార్లమెంటు సభ్యులు శ్రీకాంత్ షిండే దర్శించుకున్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి ఈయనకు దక్షిణ గోపురం వద్ద ఆలయ సాంప్రదాయాలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీకాంత్ షిండే మొదట ప్రత్యేక రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు చేసుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో వేద పండితులు ఆశీర్వాదం ఇచ్చారు. బియ్యపు మధుసూదనరెడ్డి ఈయనకు ముక్కంటి జ్ఞాపిక, కలంకారీ కండువా, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు సౌరబ్ బోరా కూడా పాల్గొన్నారు.

మాణిక్యం ఠాకూర్ నియామకం

పార్టీ పునరుజ్జీవానికి శుభ సూచకం

-పీసీసీ కార్యదర్శి కలికిరి నారాయణ స్వామి

విశాలాంధ్ర –తిరుపతి రూరల్ : ఏపీసీసీ వ్యవహారాల ఇంచార్జి గా మాణిక్యం ఠాకూర్ నియామకం ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శుభసూచకమని పిసిసి కార్యదర్శి కలికిరి నారాయణ స్వామి అన్నారు.ఆదివారం తిరుపతి రూరల్ మండలం పేరూరు లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టానం ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీని పటిష్టపరిచేందుకు అదిష్టానం సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుందని, మాణిక్యం ఠాకూర్ ని పీసీసీ ఇంచార్జి గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు వీరమోహన్,దిలీప్,నారాయణ,సాయి,స్వామిశివకుమార్,దిలీప్ ాల్గొన్నారు.

దివ్యాంగుల పిడబ్ల్యుడిఫెడరేషన్ కి అండగా ఉంటాం:ముప్పాళ్ళ

విశాలాంధ్ర - వెంకటగిరి : స్థానిక వెంకటగిరి వెంకటగిరిలో దివ్యాంగుడైన టువంటి మునగాపాటి మాధవ్ ఫెడరేషన్ వెంకటగిరి మండల సెక్రటరీ గ విశేషమైన సేవలు అందించినందుకు ఈ సందర్భంగా ఫెడరేషన్ లో మాధవ్ కు అభినందన సభ ఏర్పాటు చేసి ఈ సభలో వైయస్సార్సీపి రాష్ట్ర యూత్ సెక్రటరీ ముప్పాళ్ళసుబ్రహ్మణ్యం పాల్గొని వారిని అభినందించి మీ ఫెడరేషన్ కి ఎల్లవేళలా సేవా సహకారాలు అందిస్తానని మీకున్న సమస్యలు పరిష్కరించడం లో నేను ముందు ఉంటానని దివ్యాంగుల సమస్యల కోసం రాష్ట్ర నాయకులు జిల్లా అధికారులతో తక్షణమే మాట్లాడి దివ్యాంగులకు ఉన్న సమస్యలకు సత్వర పరిష్కారం చూపుతానని దివ్యాంగులకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా దివ్యాంగులు అందరూ కలిసి ముప్పాళ్ళ సుబ్రహ్మణ్యం ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మురళి గౌడ్ నాయకులు రమేష్, రాజా,చలమయ్య,మురళి, మాధవి, పాల్గొన్నారు.

ముదిరాజ్ సేవా సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్లు ఆవిష్కరణ

విశాలాంధ్ర- సత్యవేడు:సత్యవేడు నియోజకవర్గ ముదిరాజ్ సేవా సంఘం ఆధ్వర్యంలో 2024 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఆదివారం సత్యవేడు పట్టణంలోని ముదిరాజ్ సేవా సంఘం కార్యాలయంలో ముదిరాజు సేవా సంఘం అధ్యక్షులు హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది.ఈ సందర్భంగా హేమంత్ కుమార్ మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుల సంక్షేమంతో పాటు రాజకీయంగా,ఆర్థికంగా,సామాజికంగా బలోపేతం కావాలని ఉద్దేశంతో నియోజకవర్గ స్థాయిలో ముదిరాజ్ సేవా సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఇందులో భాగంగానే ముదిరాజ్ సేవా సంఘం తరపున నూతన క్యాలెండర్లను విడుదల చేసామన్నారు. దైనందిత కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరికి కాలపట్టిక అవసరమన్నారు.ఈ నేపథ్యంలోనే ఆర్థిక భారంగా ఉన్న ముదిరాజ్ ఐక్యతను దృష్టిలో ఉంచుకొని క్యాలెండర్ను ప్రచురించామన్నారు.ఇదేగాక ముదిరాజ్ సేవా సంఘం తరపున ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు.ముదిరాజ్ కులస్తులకు ఏ సమస్య వచ్చినా సంఘం దృష్టికి తీసుకొస్తే అవసరమైన సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు గురు ప్రసాద్,కుమార్ ముదిరాజ్,ఉపాధ్యక్షులు వెంకటేశు లు,మురళి(కోళ్ల చిన్న),కోశాధికారి పరందామయ్య, ప్రధాన కార్యదర్శి వాసు ముదిరాజ్ కార్యనిర్వాహక కార్యదర్శి ఏ హేమంత్ కుమార్, సెక్రటరీ లక్ష్మీనారాయణ,జాయింట్ సెక్రెటరీ సిద్దయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరంజీవి,పి నాగరాజు, మునిప్రతాప్, రోశయ్య, సుధాకర్, ప్రింట్ మీడియా నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

రూ.1.20 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణి

తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేతుల మీదుగా చెక్కు అందజేత

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేతుల మీదుగా సప్తగిరికాలనీ పంచాయతీలోని అంబేద్కర్ కాలనీకి చెందిన చంద్రమౌళికి రూ.1.20 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను అందజేశారు.ఆదివారం తుమ్మలగుంట తుడా ఛైర్మెన్ నివాసం వద్ద ఈ కార్యక్రమం జరిగింది. ఆపదలో ఆపద్భాంధవుడుగా నిలిచారని ఈ సందర్భంగా చెక్కును అందుకున్న బాధితుడు మోహిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు నేడు రూ.1.20 లక్షలు రావడం సంతోషంగా ఉందని చంద్రమౌళి పేర్కొన్నారు. బాధితుడి వెంట సప్తగిరి కాలనీ ఉపసర్పంచ్ అశోక్ రెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 302గవర్నర్‌గా రావిళ్ళ మాధవ నాయుడు

విశాలాంధ్ర పుత్తూరు టౌన్ :విశాఖపట్టణం ఆంధ్ర యూనివర్సిటీలో జరిగిన ఇంటర్నేషనల్ వాకర్స్ 32వ వార్షికోత్సవంలో డిస్టిక్ 302 ఇంటర్నేషనల్ వాకర్స్ గవర్నర్ గా పుత్తూరు వాకర్స్ క్లబ్ కు చెందిన రావెళ్ళ మాధవ నాయుడుని ఏకగ్రీవంగా ఎన్నిక చేసి నియామక పత్రాన్ని ఇంటర్నేషనల్ వాకర్స్ అధ్యక్షులు డాక్టర్ సుంకర రవీంద్ర అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వాకర్స్ చీఫ్ అడ్వైజర్ డాక్టర్ రవి రాజు, ఏరియా 3 వైస్ ప్రెసిడెంట్ కొండూరు శరత్ కుమార్ రాజు కోఆర్డినేటర్ కోనేటి రవిరాజు, పుత్తూరు వాకర్స్ క్లబ్ కార్యదర్శి ముని కృష్ణయ్య, రీజనల్ కౌన్సిలర్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు. ఈ వాకర్స్ గవర్నర్ పరిధిలో ఆంధ్రప్రదేశ్ ,కర్ణాటక, కేరళ, తమిళనాడు, పాండిచ్చేరి పరిధిలోని వాకర్స్ క్లబ్బులన్నీ ఉంటాయి. ఈ పరిధిలో 126 వాకర్స్ క్లబ్ లు నడుస్తున్నాయి. కార్యక్రమంలో తదితరు నాయకులు పాల్గొన్నారు.

ఆర్కిటెక్ డిజైనర్ రాజేంద్ర సతీమణి మృతి

నివాళులు అర్పించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం ఆర్కిటిక్ డిజైనర్ రాజేంద్ర భార్య శ్రీలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం గాంధీపురం లోని నివాసం వద్ద ఆమె పార్థివ దేహానికి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, సతీమణి లక్ష్మీ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అధైర్యపడవద్దు అని ధైర్యంగా ఉండాలంటూ భరోసా కల్పించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఎమ్మెల్యే వెంట వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి, సర్పంచ్ మాన్నూరు లక్ష్మీ శివ, సెల్వం, మూలం బాబు తదితరులు ఉన్నారు.

పార్టీ విజయానికి కలిసికట్టుగా పని చేయండి:పులివర్తి నాని

విశాలాంధ్ర -పాకాల : రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన నాయకులతో కలిసి అందరూ కలిసికట్టుగా తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పులివర్తి నాని నాయకులకు సూచించారు. ఆదివారం మండలం లోని మొగరాలలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని నాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి మంచి పట్టు ఉందని అయినా 25 సంవత్సరాలుగా ఎన్నికల్లో ఓటమి పాలవుతున్నామని దీనిని దృష్టిలో ఉంచుకొని వచ్చే ఎన్నికల్లో అందరూ కలసికట్టుగా పనిచేసి విజయాన్ని అందుకునేలా కృషి చేయాలన్నారు. అధికార పార్టీ ఓటర్ లిస్టులో అవకతవకలకు పాల్పడుతున్నదని టిడిపి ఓట్లను తొలగించి తమ పార్టీకి అనుకూలంగా దొంగ ఓట్లను చేర్చే ప్రయత్నం చేస్తున్నదని నాయకులు దీనిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అంతకు మునుపు టిడిపి, జనసేన నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. వారితో కలిసి కలిసి మొగ రాల లోని భారతం మిట్ట లోని ద్రౌ పతమ్మ కు పూజలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ కార్యాలయం ప్రారంభించిన అనంతరం మొగరాల లో మీ ఇంటికి మీ పులివర్తి నాని కార్యక్రమంలో నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకుని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టనున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట పట్టణంలోని మేరి అనాధవృద్ధాశ్రమంలో ఆదివారం వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగి పి.వినోద్ కుమార్ కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .క్రిస్మస్ పండగను పురస్కరించుకుని అనాధాశ్రమంలో ప్రతి ఏటా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుంట్లు వినోద్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు సునీత బెన్నీ, సునీత,సందీప్, నికిల, సింధు, సుకిత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా త్రయోదశి ప్రదోష పూజలు

విశాలాంధ్ర- సత్యవేడు:సత్యవేడు నియోజకవర్గం సురుటుపల్లి గ్రామంలో ప్రదోష క్షేత్రంగా బాసిల్లుతున్న శ్రీపల్లికొండే శ్వరస్వామి ఆలయంలో వైభవోతంగా త్రయోదశి ప్రదోష పూజలు నిర్వహించారు. వందలాదిమంది భక్తుల శివనామస్మరణల మధ్య ప్రదోష పూజలు జరిగింది.ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఏపీఎం బాలాజీ రెడ్డి అధ్యక్షతన,కార్యనిర్వాహధికారి కోటి రామచంద్రారెడ్డి పర్యవేక్షణలో శ్రీనందీశ్వర స్వామి వారికి మరియు శ్రీవాల్మీకేశ్వర స్వామి వారికి ఏకకాలంలో ప్రదోష పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రదోష పూజలో భాగంగా నందీశ్వర మండపం వద్ద ఆలయ ప్రధాన అర్చకులు కార్తికేసన్ ఆధ్వర్యంలో ప్రదోష పూజలు శాస్త్రోత్తంగా నిర్వహించారు.నందీశ్వరునికి పంచామృతాలతో అభి షేకం నిర్వహించారు.ధూప దీప నైవేద్యాలతో పూజలు చేయడం జరిగింది. తదనంతరం నందీశ్వరునికి ప్రధాన హారతి ఇవ్వడంతో పాటు ప్రదోష పూజలో పాల్గొన్న భక్తులందరికీ తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆనంద్, మునివేలు, కవిత సందీప్ సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి నాయకుల నిరసన

విశాలాంధ్ర - వెంకటగిరి : ఆదివారం మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంఛార్జీ కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు వెంకటగిరి పట్టణములోని క్రాస్ రోడ్డు, త్రిభువని, పాతబస్టాండ్ వద్ద జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు నాడు మాజీ ముఖ్యమంత్రివర్యులు జాతీయ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జాతీయ తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అవమానకర రీతిలో కించపరిచే విధంగా బ్యానర్లు ఏర్పాటు చేయడంతో వెంకటగిరి పట్టణ, రూరల్, డక్కిలి మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన నాయకుల ఆధ్వర్యంలో క్రాస్ రోడ్డు వద్ద నిరసన వ్యక్తం చేసి వాటిని తొలగించాలని వెంకటగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్కి వినతిపత్రాన్ని తెలుగుదేశం, జనసేన పార్టీ శ్రేణులు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువత కార్యదర్శి కెవికె ప్రసాద్, వెంకటగిరి రూరల్, డక్కిలి మండలాల అధ్యక్షులు పప్పు చంద్రమౌళి రెడ్డి, పోలంరెడ్డి కోటేశ్వర రెడ్డి, సైదాపురం మండల నాయకులు కాపా శ్రీనివా సులు నాయుడు, తిరుపతి పార్లమెంట్ సెల్ ప్రధాన కార్యదర్శులు కొల్ల పూరి సుధాకర్, చిట్టెపు వెంకట చలపతి, పార్లమెంట్ సెల్ ఉపాధ్యక్షులు మచ్చల వేణుగోపాల్, నియోజకవర్గ సెల్ అధ్యక్షులు గజ్జల చెన్నకే శవులు, నెల్లూరు జిల్లా జనసేన జాయింట్ సెక్రటరీ రాజేష్, నెల్లూరు జిల్లా జనసేన కార్యదర్శి చాముండీ రాధమ్మ, పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి కలపాటి హరిప్రసాద్, నియోజకవర్గ సెల్ ఉపాధ్యక్షులు నరసింహులు, పట్టణ సెల్ అధ్యక్షులు మల్లారం బాబు, పట్టణ కమిటీ కార్యదర్శి జానపాటి బాలకృష్ణ, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శులు హేమంత్, సుకుమార్, నియోజకవర్గ, పట్టణ అధ్యక్షులు శివతేజ, పకీరుగారి నానీ, పట్టణ,రూరల్ నాయకులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులు పోరాటాలకు సిద్ధం కండి

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : వరదయ్యపాలెం మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల సమావేశం కోటి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి సత్యవేడు నియోజకవర్గం ఏఐటియుసి కార్యదర్శి చంద్రబాబు హాజరై మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు 2018 నుండి ఎటువంటి క్లైమ్స్ రిలీజ్ చేయకపోగా వైయస్సార్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి కార్మికులకు ఉపాధి కరువై పనులు దొరక మరోపక్క ఇసుక సిమెంటు ఆకాశం అందుతున్నాయి కుటుంబాల గొడవలైన స్థితిలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సంక్షేమ బోర్డు నిధులను వాడుకున్న నిధులు వెంటనే సంక్షేమ బోర్డుకు జమ చేయాలని రాష్ట్రంలో 32,000 క్లైమ్సు పెండింగ్లో ఉన్నవి అవన్నీ రిలీజ్ తదుపరి డిమాండ్ల పైన చర్చించడం జరిగింది. పై సమస్యల పరిష్కారం కొరకై భవన నిర్మాణ కార్మికులు రాజ్యయులైన పోరాటాలకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కోటి మేస్త్రి మధు గోపి చంద్రయ్య గోపి సుబ్బు తదితరులు పాల్గొన్నారు

మృతుల కుటుంబాలకు పులివర్తి నాని పరామర్శ

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పులివర్తి నాని ఆదివారం పరామర్శించారు. మద్దినాయనిపల్లి గ్రామపంచాయతీ కోనే బోయిన ఇండ్లు లో మాజీ సర్పంచ్ ధనలక్ష్మి భర్త లోకనాథం ఇటీవలమృతి చెందారు. వారి ఇంటికి వెళ్లి లోకనాదం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారికి ధైర్యం చెప్పారు. అనంతరం ఓబుల శెట్టి వారి పల్లెలోని టిడిపి నాయకులు మునిరత్నం తల్లి రాణెమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పల్లుణ కుమార్, ఏరియా ఇంచార్జ్ ఆర్ .విశ్వనాథం నాయుడు, నాయకులు రెడ్డి ప్రసాద్ ,ప్రసాద్ రావు, ఆర్. చక్రవర్తి, చలపతి రమేష్ ఆనంద్ ,రెడ్డప్ప నాయుడు, శివయ్య నాయుడు పాల్గొన్నారు.

యువజన విభాగ అధ్యక్షునికి అభినందనలు

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ అధ్యక్షు డిగా ఎన్నికైన నాగార్జునను, పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి ఆదివారం తన నివాసంలో అభినందించారు.నాగార్జున పార్టీ పదవి తీసుకున్నానంతరం రాజారెడ్డిని ఆయన నివాసంలో కలిసి ఆయన ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈసందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ పార్టీ పెద్దలు, పార్టీ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని యువజన విభాగ పట్టణ అధ్యక్షులుగా నాగార్జునను నియమించడం పట్ల తన హర్షం వ్యక్తం చేశారు.నిద్రలో కూడా పార్టీ శ్రేయస్సు కోరుకునే, నాగార్జున వంటి యువత ఆధ్వర్యంలో పార్టీ మరింత ముందుకు దూసుకుపోతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేసే వరకు అలుపు ఎరుగకుండా కష్టపడాలని నాగార్జునను రాజారెడ్డి కోరారు ఈ కార్యక్రమంలో నాగర్జున వెంట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగానికి చెందిన కలగంద సునీల్ ఎస్కే ఫరూక్ తదితరులు ఉన్నారు

అందరి ఆటకు ఏర్పాట్లు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండలంలోని పల్లమాల పంచాయతీలో ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో క్రీడా మైదానాన్ని సర్పంచ్ వెంకట రమణమ్మ ట్రాక్టర్ ద్వారా చదును పనులు చేపట్టారు గ్రామీణ క్రీడలను ప్రోత్సహించి, క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆడుదాం ఆంధ్రకు కార్యక్రమానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. పాఠశాలలో ముళ్లపొదలు ,పిచ్చి మొక్కలు పెరిగిపోవడంతో ఆటలకు ఆటంకంగా ఉన్న చెట్లను తొలగించే కార్యక్రమం చేపట్టారు మైదానంలో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో లాంటి ఐదు రకాల క్రీడలకు మైదానం ఏర్పాటు చేయనున్నారు. వైయస్సార్సీపి జిల్లా నాయకుడు గోపాల్ రెడ్డి పర్యవేక్షణలో పనులు నిర్వహిస్తున్నారు.

క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ కానుకలు

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండలంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు టి రూప్ కుమార్ మరియు పృథ్వీ ఆధ్వర్యంలో నారగల్లు పంచాయతీ సంబంధించిన నారగల్లు చర్చ్ కి 30 కుర్చీలు పిల్లలకు 50 బహుమతులు మరియు కొత్తకోట హరిజన వడ పిల్లలకు 50 బహుమతులు ఇవ్వడం జరిగింది, క్రైస్తవ సోదరులు అందరూ ఈ క్రిస్మస్ పండుగను ఆహ్లాదంగా జరుపుకోవాలని క్రిస్మస్ శుభాకాంక్షలు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు తెలియజేశారు.

సిమెంట్ రోడ్డు కోసం నిరసన దీక్ష

-జనసేన ఇంచార్జి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ యుగంధర్ పొన్న

విశాలాంధ్ర - కార్వేటినగరం:గంగాధర నెల్లూరు నియోజకవర్గం, కార్వేటి నగరం మండలం, ఆర్ కె వి బి పేట గ్రామపంచాయతీ, ఆర్ కే వి బి పేట గ్రామంలో, బండల దొడ్డి వీధిలో తారు రోడ్డు నిర్మాణం లేదా సిమెంట్ రోడ్డు నిర్మాణం కొరకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలనుండి సాయంత్రం మూడు గంటల వరకు నిరసన దీక్ష జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ జనసేన ఇన్చార్జి మరియు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ యుగంధర్ పొన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే నిజమైన క్రిస్మస్ అని, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం కోసం పరితపించిన పరత్యాగి క్రీస్తు అని కొనియాడారు. నియోజకవర్గ క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. 15 రోజుల్లోపు సిమెంట్ రోడ్డు లేదా తారు రోడ్డు వేయాలని లేదంటే గ్రామ ప్రజల కోసం, వారి పురోభివృద్ధి కోసం, వారి సౌకర్యం కోసం నిరవధిక నిరసన దీక్షలు, నిరాహార దీక్షలు, అవసరమైతే ఆమరణ దీక్ష చేయటానికి కైనా జనసేన పార్టీ సిద్ధంగా ఉందని తెలిపారు. అసమర్థుడైన ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించకుండా ఎమ్మెల్యే టికెట్ కూడా కోల్పోతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. తారు రోడ్డు మీద మట్టి పోసే ఘనత స్థానిక సర్పంచికే దక్కిందని, ఈ విషయంలో సర్పంచికి ఆస్కార్ అవార్డు ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమం లోకార్వేటినగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, ప్రధాన కార్యదర్శి హరీష్,మండల కార్యదర్శి నాదముని, కార్వేటినగరం టౌన్ ప్రెసిడెంట్ రాజేష్,ఉపాధ్యక్షులు సూర్య నరసింహులు, జిల్లా సంయుక్త కార్యదర్శులు రాఘవ, నరేష్,నియోజకవర్గ యువత ప్రధాన కార్యదర్శి వెంకటేష్, నియోజకవర్గ కార్యదర్శులు అన్నామలై, లోకేష్, కోదండన్,నియోజకవర్గ బూత్ కన్వీనర్ యతీశ్వర్ రెడ్డి, పాలసముద్రం మండల అధ్యక్షులు లతీష్, ఉపాధ్యక్షులు ప్రవీణ్,వెదురుకుప్పం యువత అధ్యక్షులు కావలి సతీష్,మండల ఉపాధ్యక్షులు మునిరత్నం శెట్టి, ప్రధాన కార్యదర్శి బెనర్జీ, జనసైనికులు ప్రభు, వేణు, శరత్, హేమంత్, హేమాద్రి, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకి ఇచ్చిన హామీలు పరిష్కరించకపోతే సమ్మెబాట తప్పదు:ఏఐటియుసి

విశాలాంధ్ర -నగరి : మున్సిపల్ కార్మికులు గతంలో చేసిన సమ్మె సందర్భంగా అమలు చేసినవి కొన్ని, ఇంకా చేయాల్సిన హామీలను గాలికొదిలేశారని ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కోదండయ్య ఏఐటిసి పట్టణ నాయకులు భాష మండిపడ్డారు. ఇచ్చిన సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించకపోతే 2023 డిసెంబర్ 27వ తేదీ నుండి ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి అనుబంధం) ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని సమ్మెబాట తప్పదని హెచ్చరించారు. నగరి మున్సిపల్ వర్కర్స్ జెనరల్ బాడీ సమావేశంలో సమ్మె కి సంబంధించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా ఉందని అన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అండర్ డ్రైనేజీ వర్కర్స్ మరణించిన వారికి 30 లక్షలు, ప్రమాదం జరిగిన వారికి 10 లక్షలు ఎక్స్ గ్రేషియ ఇవ్వాలని, జీవో నెంబర్ 30ని సవరించి స్కిల్ సెమిస్కిల్ వేతనాలు అమలు చేయాలని,. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26,000 పెంచి ఇచ్చి పెండింగ్ లో ఉన్న ఈఎస్ఐ పీఎఫ్ పరిష్కారం చేయాలన్నారు, సచివాలయాలకు బదిలీని ఆపాలని పండగ సెలవులు ఇవ్వాలన్నారు. విధుల్లో మరణించిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని, డ్రైవర్లు, ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు కూడా మెడికల్ అలవెన్స్ ఇవ్వాలని, క్లాప్ వెహికల్ డ్రైవర్లుకి జి.ఓ 7 ప్రకారం 18500 వేతనం పెంచి ఇవ్వాలని, కరోనా సమయంలో తీసుకున్న కార్మికులను విధుల్లో కొనసాగించాలి పని పరికరాలు హెల్త్ కిట్స్ కొబ్బరినూనె చెప్పులు షూస్ బ్లౌజులు మాస్కులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇచ్చి రిటైర్మెంట్ తర్వాత పెన్షన్స్ సౌకర్యం కల్పించాలి సంక్షేమ పథకాలు అమలు చేయాలి ప్రభుత్వమే ఇంటి స్థలాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించాలి మున్సిపల్ కాలనీలో ఏర్పాటు చేయాలి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా హెల్త్ కార్డులు ఇవ్వాలి ఈ డిమాండ్స్ అన్ని పరిష్కారం చేసే దిశగా మున్సిపల్ కార్మిక సంఘాలతో చర్చలు జరిపి న్యాయం చేయాలని వారు కోరారు లేనిపక్షంలో ఈనెల 27వ తేదీ నుండి సమ్మెలోకి దిగుతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏ ఐ టి యు సి పట్టణ నాయకులు భాష మునిసిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మురళి శేఖరు సతీషు ఏసు పాదం నాగరాజు రాము ఎల్లమ్మ పార్వతి వెంకటమ్మతదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలతో అందరికీ మేలు

- టిడిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురువారెడ్డి

విశాలాంధ్ర - ఏర్పేడు : తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టోలో పొందుపర్చిన సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురువారెడ్డి తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం, ఏర్పేడు మండలం, తొమ్మిదవ క్లస్టర్ నందు అముదూరు పంచాయతీలో 200, 201 బండారుపల్లి పంచాయతీ బీసీ కాలనీ నందు బూత్ నంబర్ 219, 220 లో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు కి గ్యారంటీ కార్యక్రమంను రెడ్డివారి గురవారెడ్డి ప్రారంభించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్ గ్యారెంటీ బాబు షూరిటీ అనే కార్యక్రమం ద్వారా మినీ మేనిఫెస్టో లో పొందుపరిచిన మహాశక్తి పథకం ద్వారా మహిళలకు జరిగే లబ్దిని యువతకు యువగళం నిరుద్యోగ భృతి, రైతాంగానికి అన్నదాత పథకం, బీసీల కొరకు ప్రత్యేక రక్షణ చట్టం తదితర అంశాలను చంద్రబాబు నాయుడు ప్రజల కోసం ఈ సూపర్ సిక్స్ పథకాలను తీసుకురావడం జరిగిందని తెలియజేశారు. ఆనాడు చంద్రబాబునాయుడు అభివృద్ధిని, సంక్షేమాన్ని సమపాళ్లలో ప్రజలకు అందించడం జరిగిందని అన్నారు. గ్రామంలో పెద్ద ఎత్తున యువత మహిళలు బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ రిజిస్ట్రేషన్ ఉత్సాహంగా చేయించుకున్నారు. గతంలో చంద్రబాబు నాయుడు పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంబంధించిన కార్యక్రమాలను అభివృద్ధిని చేసిన ఘనత చంద్రబాబు నాయుడని కొనియాడారు. కాబట్టి రేపు రాబోవు రోజుల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురువారెడ్డితో పాటు యూనిట్ ఇన్ఛార్జి ఎస్.చంద్రశేఖర్ నాయుడు, బూత్ కన్వీనర్ మహేష్, ఎం.సుబ్రహ్మణ్యం యాదవ్, పార్టీ నాయకులు యంగయ్య, ఎస్.బాలరాజు నాయుడు, వెంకటరమణ, శంకర్ రెడ్డి, ధనంజయులు, సుబ్రహ్మణ్యం, దాము, శ్రీనివాసులు రెడ్డి, నరేష్, సోము, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు తిరుపతి ఇన్ఛార్జిగా పెంచలయ్య



విశాలాంధ్ర - తిరుపతి/శ్రీకాళహస్తి : మాల మహానాడు తిరుపతి ఇన్ఛార్జిగా కె.పెంచలయ్య నియమితులయ్యారు. తిరుపతి జిల్లా, బాదూరు వెంకటాపురంకు చెందిన కె.వెంకటయ్య కుమారుడు కె.పెంచలయ్యను మాల మహానాడు తిరుపతి ఇన్ఛార్జిగా నియమిస్తూ మాలమహానాడు జాతీయ అధ్యక్షులు నత్తా యోనా రాజు నియామక ఉత్తర్వులను జారీ చేశారు. కె.పెంచలయ్యను డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆలోచన విధానంతో స్వర్గీయ పి.వి.రావు ఆశయ సాధన కోసం కృషి చేస్తూ మాలమహానాడు జాతీయ అధ్యక్షులు నత్తా యోనా రాజు పిలుపు మేరకు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 24వ తేది నుండి తిరుపతి జిల్లాలో ఉన్న మాలలందరూ, మాలమహానాడు నాయకులు, కార్యకర్తలు, మాల ఉద్యోగ సంఘాలు, మాల మహిళా సంఘాలు, మాల విద్యార్థి సంఘాలు వీరిని గౌరవించి, వీరి పిలుపు మేరకు పనిచేయాలని కోరారు.

న్యాయం చేయాలని వివాహిత అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా

విశాలాంధ్ర - పుంగనూరు: వివాహ తనకు న్యాయం జరగాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా చేసిన సంఘటన పుంగనూరులో చోటుచేసుకుంది వివాహిత కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని మంగళం పంచాయతీలోని కంగా నెల్లూరు గ్రామానికి చెందిన పీ విజయ కుమారి 28 అను నాకు మండలంలోని కంగా నెల్లూరు గ్రామానికి చెందిన టి వెంకటరమణ కుమారుడు టి గిరిబాబుతో 2017 వ సంవత్సరంలో ప్రేమ వివాహం జరిగింది కొద్ది రోజులు మా కాపురం సజావుగా జరిగింది తర్వాత నా భర్త గిరిబాబు కు 2020 సంవత్సరంలో ఏఆర్ కానిస్టేబుల్ గా ఉద్యోగం రావడం జరిగింది అప్పటినుండి నన్ను శారీరకంగా మానసికంగా వేధిస్తూ బెట్టింగ్స్ కార్డ్స్ మద్యానికి అలవాటు పడి సుమారుగా 30 లక్షల వరకు అప్పు చేసి సదరు అప్పుడు తీర్చడానికి నన్ను పుట్టినింటి నుండి డబ్బులు తీసుకుని రమ్మని పలుమార్లు వేధించడంతోపాటు కొట్టడం జరిగిందన్నారు మా పుట్టినింటి నుండి సుమారు నాలుగు లక్షల వరకు తెచ్చి నా భర్తకు ఇవ్వడం జరిగిందని అయినా నన్ను మరల డబ్బులు తేవాలని నా భర్తతో పాటు అత్తమామలు వేధించడం మొదలుపెట్టడం జరిగింది తరచూ దాడులు చేసి నన్ను పుట్టింటికి తరిమి వేయడం జరిగింది పెద్దమనుషుల సమక్షం లో మరల నా భర్త ఇంటికి చేరుకోవడం జరిగింది అయినా నన్ను వదిలేసి వేరే అమ్మాయిని ఈనెల 20వ తేదీన పెళ్లి చేసుకుని నాకు వీడియోలు పెట్టి నువ్వు అక్కర్లేదంటూ నాపై దాడి చేయడం జరిగిందన్నారు నాకు న్యాయం చేయాలని పుంగనూరు పోలీస్ స్టేషన్ లో నా భర్త పై ఫిర్యాదు చేయడం జరిగింది అయినా నాకు ఎటువంటి న్యాయం జరగకపోవడంతో మా కుటుంబ సభ్యులతో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగిందని దీనితోనైనా ఉన్నత అధికారులు నా భర్త పై చర్యలు చేపట్టి నాకు న్యాయం చేయగలరని కోరుచున్నానన్నారు మా పెళ్లికి సంబంధించిన ఫోటోస్ తో పాటు రిజిస్టర్ మ్యారేజ్ సర్టిఫికెట్ కూడా ఉన్నప్పటికీ పోలీసులు ఎలాంటి చర్యలు చేపట్టలేదు అన్నారు ఈ కార్యక్రమంలో బంధువులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర ప్రదర్శన

విశాలాంధ్ర-తిరుపతి రూరల్ : శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ తిరుపతి నుంచి టౌన్ క్లబ్ మీదుగా వెళ్లి తిరిగి స్పోర్ట్స్ కాంప్లెక్స్ వరకు ప్రదర్శన సాగింది. ఈ కార్యక్రమాన్ని తిరుపతి జిల్లా ఒలంపిక్ స్టేషన్ అధ్యక్షులు ఎలమంచిలి ప్రవీణ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమము తిరుపతి పిఎస్డిఓ సయ్యద్ సాహెబ్ గారి ఆధ్వర్యంలో సాగింది. ఈ సందర్భంగా ఒలంపిక్ స్టేషన్ అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన ఆడటం ఆంధ్ర కార్యక్రమం అద్భుతమైనదని ఈ కార్యక్రమంలో ద్వారా వార్డు స్థాయి నుంచి గ్రామస్థాయి, మండల ,కాన్స్టెన్సీ జిల్లాస్థాయి మరియు రాష్ట్ర స్థాయి వరకు ఉచిత శిక్షణ మరియు స్ఫూర్తిని నింపే ఈ కార్యక్రమంలో ఎంతోమంది క్రీడాకారులు ప్రతిభ బయటపడుతుందని అన్నారు దీని ద్వారా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు బయటపడతారని అన్నారు శిక్షకులు డిఎస్డిఎస్ సయ్యద్ సాహెబ్ మాట్లాడుతూ దాదాపు రాష్ట్రవ్యాప్తంగా 1,50,000 మంది క్రీడాకారులు నమోదు చేసుకున్నారని వారందరికీ వార్డు గ్రామ మండల జిల్లా రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేశామని వారందరికీ క్రీడా దుస్తుల్ని పంపిణీ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు చక్రవర్తి, గోపి, వినోద్, లక్ష్మీకరణ ,శశి, హిందూజా, నీలిమ, ప్రేమ్ ,వినోద్ డీఈఓ శేఖర్ గారు , స్కూల్ గేమ్స్ సెక్రెటరీ విజయకుమారి, జెన్ స్పోర్ట్స్ అకాడమీ కిరణ్ కుమార్ ,మరియు వివిధ స్కూల్స్ కాలేజ్ పీడీ లు పిఈటి లు మున్సిపల్ కార్పొరేటర్స్ మరియు కోఆప్షన్ మెంబర్స్ పాల్గొన్నారు

హెల్పింగ్ హ్యాండ్స్ సేవలు అభినందనీయం

-ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: హెల్పింగ్ హ్యాండ్స్ సేవలు అభినందనీయమని శాసన మండలి సభ్యులు డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం కొనియాడారు. శ్రీకాళహస్తి పట్టణంలోని హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపాయి సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హెల్పింగ్ హాండ్ సంస్థ 12 ఏళ్లుగా నిరంతరాయంగా పేదలకు సేవ చేస్తున్నారన్నారు. ఇలాంటి మంచి సేవా గుణం ఉన్న సంస్థ నిర్వాహకులు మునీర్ బాషా అందరికీ ఆదర్శప్రాయుడన్నారు. ప్రతి వ్యక్తి గొప్పవాడు కావాలంటే నాయకుడు కావాల్సిన అవసరం లేదని... వారు చేస్తున్న సేవా కార్యక్రమాలే వారికి ఓ గుర్తింపు తీసుకుని వస్తాయన్నారు. అలాంటి వ్యక్తి హెల్పింగ్ సంస్థ అధినేత మునీర్ బాషా అని కొనియాడారు. హెల్పింగ్ హాండ్స్ సంస్థ అధినేత చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయంగా పేదలకు సాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గరికపాటి రమేష్, రాజేశ్వరరావు, కంఠా ఉదయ్, హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు బాబా ఫరీద్, ఢిల్లీ కుమార్, మునికృష్ణ, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా వైకుంఠ ద్వాదశి చక్రస్నానం

విశాలాంధ్ర- తిరుమల: శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వాదశి పర్వ దినాన్ని పురస్కరించుకుని ఆదివారం ఉదయం శాస్త్రోక్తంగాచక్రస్నానం నిర్వహించారు. ముందుగా శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్‌ను శ్రీవారి ఆలయం నుండి శ్రీ భూవరాహస్వామివారి ఆలయానికి ఊరేగింపుగా తీసుకొచ్చారు. శ్రీవారి పుష్కరిణిలో ఉదయం 4.30 నుండి 5.30 గంటల నడుమ స్నపన తిరుమంజనం, శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్ల చక్రస్నాన మహోత్సవం వైభవంగా చేపట్టారు.శ్రీస్వామి పుష్కరిణి తీర్థంలో చక్రస్నాన సుముహూర్తాన స్నానమాచరించిన వారికి తిరుమల శేషగిరులలో వెలసివున్న 66 కోట్ల పుణ్యతీర్థ స్నానఫలం దక్కుతుందని పురాణాల ప్రాశస్త్యం. ఈ కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, పలువురు బోర్డు సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఆడుదాం ఆంధ్ర పోటీలు

విశాలాంధ్ర - కార్వేటినగరం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ఆడుద్దాం ఆంధ్ర పోటీలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నట్లు ఎంపీడీవో మోహన మురళీ ఒక ప్రకటనో తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని 15 సచివాలయాల్లో 28వ తేదీ నుంచి ఆయా సర్పంచ్లు, ఎంపీటీసీలు క్రీడా పోటీలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. మండల కేంద్రంలో ఎంపీపీ లత, సర్పంచ్ ధనంజయవర్మ ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఆడుద్దాం... ఆంధ్ర పోటీల్లో భాగంగా క్రికెట్, బ్యాట్మెంటన్, వాలీబాల్,, కబాడి, కోకో మొదలైన పోటీలు నిర్వహించి అందులో ప్రతిభా వంతులను వెలికి తీయడం జరుగుతుని, రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులు పోటీలలో పాల్గొంటారని, సర్పంచ్లు, ఎంపీటీసీలు కార్యక్రమాన్ని విజయవంతం చేతయాలని పిలుపునిచ్చారు.

ఘనంగా టీడీపీ డాక్టర్ థామస్ పెళ్లిరోజు వేడుకలు

విశాలాంధ్ర - కార్వేటినగరం :గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డా. వి. ఎం. థామస్ శాంతి రెడ్డి గారికి పెళ్ళిరోజు శుభాకాంక్షలు తెలిపి ముస్లిం మత పెద్దలతో ప్రత్యేక ప్రార్ధనలు చేసిన కార్వేటి నగరం,ఎస్.ఆర్ పురం, ముస్లిం మైనారిటీ లు కార్యక్రమంలో గంగాధర నెల్లూరు నియోజక వర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు టీ.నౌషాద్ ,చిత్తూరు పార్లమెంట్ మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్.సందాని,కార్వేటినగరం మండలం మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు కే.ఎస్.జిలానీ బాషా, బాషా ఇమామ్ ,ఎస్.ఆర్,పురం మండల మైనారిటీ అధ్యక్షులు హైదర్ అబ్బాస్,ఇర్ఫాన్, ఫయాజ్ ,సలీం,ఖాజా మొహిద్దీన్,పాల్గొన్నారు.

సామాజిక చైతన్యం కల్పించేందుకే సమరసత ఫౌండేషన్

విశాలాంధ్ర - కార్వేటినగరం: ప్రజల్లో ధార్మిక సామాజిక చైతన్యం కల్పించేందుకు సమరసత పౌండేషన్ కృషి చేస్తుందని శ్రీరాజరాజేశ్వరీ ఆశ్రమం విశ్వశాంతి ఫౌండేషన్ నిర్వాహకులు బాలుస్వామి అన్నారు. ఆదివారం స్థానిక స్కంధపుష్కరిణి సమీపంలో సమరసత పౌండేషన్ ధర్మప్రచారక్ క్రిష్ణయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బాలుస్వామి మాట్లాడుతూ సమసరసత ఫౌండేషన్ ద్వారా గ్రామాల్లో ఉన్న ఆలయాలను కేంద్రంగా మార్చుకుని హిందూ ధర్మప్రచారం చేస్తూ ప్రజలలో ధార్మిక, సామాజిక చైతన్యం కల్పించడం ఎంతో సంతోషకరమన్నారు. అనంతరం సమరసత ఫౌండేషన్ ధర్మప్రచారక్ క్రిష్ణయ్య మాట్లాడుతూ ప్రతి గ్రామంలోను ధార్మిక సమావేశాలు నిర్వహించి హిందూ మతాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రతికి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో భాగంగా పెద్ద ఎత్తున భజన బృందాల ప్రదర్శనలు నిర్వహించారు. అదే విధంగా మధ్యాహ్నం అన్నదానం చేపట్టారు. అలాగే గురువులకు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ధర్మజాగరణ కన్వీనర్ చిన్నస్వామిరెడ్డి తిరుపతి విలాగ్ కన్వీనర్ కుమారస్వామి యువరాజు, తిరుపతి జిల్లా ధర్మపచారక్ నారాయణస్వామి పలువురు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య, పర్యావరణ కార్యదర్శి సస్పెన్షన్

విశాలాంధ్ర -చిత్తూరు : విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించినా, హాజరు నమోదు, రిజిస్టర్ల నిర్వహణలో అక్రమాలకు పాల్పడితే అలాంటి ఉద్యోగులపై కఠిన చర్యలు ఉంటాయని, సస్పెన్షన్ తప్పదని నగర కమిషనర్ అరుణ హెచ్చరించారు. పారిశుద్ధ్య కార్మికుల హాజరు నమోదులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో 23వ వార్డు పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శి షాహీ అఫ్రిన్ షేక్ ను సస్పెండ్ చేస్తూ నగర కమిషనర్ అరుణ ఉత్తర్వులు జారీ చేశారు. కమిషనర్ శనివారం 23వ వార్డు సచివాలయంలో పారిశుద్ధ్య కార్మికుల హాజరు పట్టిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నలుగురు కార్మికులకు సంబంధించి హాజరు నమోదు తప్పుగా నమోదు చేసినట్లు గుర్తించారు. పారిశుద్ధ్య కార్మికులు విధులకు హాజరు కాకపోయినా హాజరైనట్లు నమోదు చేసి జీతాలు పెట్టినట్లు గుర్తించారు. నగరపాలక సంస్థకు ఆర్థికపరమైన నష్టం కలిగేందుకు కారణమైన వార్డు పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శిని సస్పెండ్ చేయడంతో పాటు, సంబంధిత ఇన్స్పెక్టర్, ఎంహెచ్వోలు సత్వర వివరణ ఇవ్వాలని ఆదేశించారు. నగరపాలక సంస్థకు ఆర్థిక నష్టం కలిగేలా వ్యవహరిస్తే సంబంధిత ఉద్యోగులపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా కమిషనర్ హెచ్చరించారు. ప్రధానంగా క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య కార్మికుల హాజరు నమోదు పారదర్శకంగా జరగాలన్నారు. హాజరు నమోదులో అక్రమాలు జరిగితే సస్పెన్షన్ వేటు తప్పదని హెచ్చరించారు.

13వ రోజుకు అంగన్వాడీల సమ్మె

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తమ న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం స్థానిక శ్రీకాళహస్తి ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిఐటియూ, ఐఎఫ్టియూ, ఏఐటియూసీ అనుబంధ సంఘాల అంగన్వాడీ నాయకులు చేస్తున్న నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 13వ రోజుకు చేరుకుంది. సిఐటియూ జిల్లా కోశాధికారి, అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాజేశ్వరి సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. అంగన్వాడీల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. రెండు వారాలనుంచి అంగన్వాడీలు నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నుంచి కనీస స్పందిన లేకపోవడం బాధాకరమన్నారు. రూ.26 వేల వేతనం, గ్రాట్యుటీ అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వకుంటే సమ్మె విరమణ జరగదన్నారు. కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు తమకు మద్దతుగా నిలిచాయని... ప్రజా ఉద్యమంగా మారకముందే ప్రభుత్వం దిగొచ్చి అంగన్వాడీ సంఘాలతో చర్చలు జరపాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ నాయకులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, గంధం మణి, రేవతి, పుష్ప, సౌజన్య, రాజా, ఐఎఫ్టియూ నాయకులు భారతి, సక్కుభాయమ్మ, స్వర్ణ, తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర - కార్వేటినగరం: కార్వేటినగరం ప్రసిద్ధి రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో టీటీడీ ఆలయ అధికారి సురేష్కుమార్ ఆధ్వర్యంలో కార్వేటినగరం ఎంపీపీ లతబాలాజి కుటుంబ సభ్యులు శనివారం శ్రీవేణుగోపాలస్వామి ఆలయం వద్ద రెండు వందల మందికి పైగా అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం టీటీడీ ఆలయ అధికారి సురేష్కుమార్ మాట్లాడుతూ పేదలకు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. ఇలా ప్రతి భక్తుడు ముందుకొచ్చి వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రతి శుక్రవారం,శనివారం నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో పాలు పంచుకోని తమ దాతృత్వాన్ని చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సాయి, టీటీడీ సిబ్బంది. పలువురు పాల్గొన్నారు.

వీరశైవ లింగాయత్ లచే పాదయాత్ర

విశాలాంధ్ర - చౌడేపల్లి : హైందవ ధర్మ పరిరక్షణకై వీరశైవ లింగాయత్ జంగమల ఆధ్వర్యంలో పాదయాత్రను చేపడుతున్నట్లు ఆ సంఘ నాయకులు అన్నారు పలమనేరు పత్తికొండ నుంచి అన్నమయ్య జిల్లా కేంద్రంలోని రాయచోటి వీరభద్ర స్వామి ఆలయానికి చేపట్టిన పాదయాత్రలో భాగంగా యాత్ర బృందం చౌడేపల్లికి చేరుకున్నారు హిందూ సంస్కృతి సంప్రదాయాలు కనుమరుగవుతున్న ప్రస్తుత సమయంలో హిందూ ధర్మం పట్ల అవగాహన కల్పించేందుకు ఈ యాత్రలో ఉపయోగపడతాయని వారు అన్నారు వీర శైవ లింగాయత్ జిల్లా కార్యదర్శి తానేధర్ నాగరాజా నాయకులు సదాశివ మంజునాథ్ ఆటో మంజు తానేధర్ బసవరాజు బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరులో టిడిపి జెండా ఎగురవేద్దాం

టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలో ఉన్న టిడిపి కార్యాలయంలో పట్టణ మండల పార్టీ నాయకులు మినీ క్రిస్మస్ వేడుకలను ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి పాల్గొని కేకును కట్ చేసి పార్టీ నాయకులు కార్యకర్తలు ఒకరికొకరు తినిపించి చుకొని సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా చల్లా రామచంద్రారెడ్డి మీడియాతో మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ నాయకులు పార్టీ నాయకులు కార్యకర్తలపై అనేక అక్రమ కేసులు పెట్టినప్పటికీ కార్యకర్తలు గాని నాయకులు గాని ఏ ఒక్కరు వైయస్సార్ పార్టీకి వెళ్లలేదన్నారు మంచి దృఢత్వంతో పార్టీ పైన ఉన్న నమ్మకం అభిమానంతో పార్టీతోనే కొనసాగడం చాలా సంతోషకరమన్నారు. పార్టీ అధిష్ఠానం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సర్వేలో పుంగనూరు పదివేల మెజార్టీతో టిడిపి గెలవబోతుందని సర్వేలో తేలడం జరిగిందని మీ కృషితో మీ కష్టంతో ఈ ఫలితం రావడం జరిగిందన్నారు. అదే రీతి లో పుంగనూరులో పార్టీ జెండా ఎగరవేయడానికి ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని కోరారు.పార్టీ బలోపేతం కోసం ఈనెల మూడవ తేదీ నుండి మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. పార్టీ నాయకులు శ్రేణులు కార్యకర్తలు ఇప్పటినుండే అప్రమత్తమై కార్యక్రమాన్ని విజంతం చేయడానికి మనం అధికారంలోకి రాగానే వైసిపి శ్రేణులు అజ్ఞాతంలోకి పోవడం ఖాయమన్నారు మన పార్టీ గెలవడం దాదాపు ఖరారు కావడం జరిగిందని అయినా కూడా మనమంతా అప్రమత్తంగా ఉండి ప్రజల్లోకి జాతీయ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను తీసుకుని వెళ్లాలని సూచించారు. మనతో కలిసి వచ్చిన జన సేన పార్టీ నాయకులు కార్యకర్తలు కలుపుకొని వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు ఆసూరి బాలాజీ మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి మైనార్టీ యువ నాయకులు సయ్యద్ సుహేల్ భాష సీనియర్ నాయకులు సివిరెడ్డి పోలీస్ గిరి జనసేన నియోజకవర్గం సమన్వయకర్త చిన్న రాయల్ పట్టణ అధ్యక్షులు నరేష్ రాయల్ రూరల్ పార్టీ అధ్యక్షులు విరుపాక్షి పాల్గొన్నారు.

నిరుపేద క్రైస్తవులకు ఫల సరుకులు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో పొణకా ఆదిశేషారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు పొణకా మల్లికార్జున రెడ్డి దాతృత్వంతో గూడూరు జానకిరామ్ పేట మున్సిపల్ స్కూల్ లో ఆదివారం 15 క్రైస్తవ కుటుంబాలకు ఫల సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగను సంతోషంగా జర్పుకోవాలనే ఉద్దేశంతో నిరుపేదలైన 15 క్రిస్టియన్ కుటుంబాలకు 18 రకాల ఫలసరుకులు, దుప్పట్లను ముఖ్య అతిథిగా హాజరైన శ్రేయ రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత బాబు ఆగస్తస్ చేతుల మీదుగా పంపిణీ చేశామన్నారు. బాబు అగస్తస్ మాట్లాడుతూ ప్రగతి సేవా సంస్థ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని కొనియాడారు. అలాగే ఈ సంస్థ అభివృద్ధి కోసం రెండు లక్షల రూపాయల ఆర్థిక సాయం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు బండి ధనంజయ రెడ్డి, ట్రెజరర్ కాటూరు శ్రీనివాసులు, శ్రేయ రియల్ ఎస్టేట్స్ ప్రతినిధి జోనా, మురళీ సింగ్(టీచర్), కార్యవర్గ సభ్యులు వాకాటి రామ్మోహన్ రావు, గ్రానైట్ ప్రభాకర్, ఐటిఐ ప్రభాకర్, ధయాకర్, ప్రభాకర్, మల్లికార్జున, రాము, కుమార్ నాయుడు, శివ కుమార్ రెడ్డి(శివాని స్టడీ సర్కిల్),కోట వెంకటేశ్వర్లు, రాజు, పెంచలయ్య, తనూజ్, కృష్ణా రెడ్డి, నాగరాజు, ప్రసాద్, విజయ్,.నాగేంద్ర, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాలకు పిల్లలను పంపలేం

విశాలాంధ్ర-కార్వేటినగరం :గత 13 రోజులు అంగన్వాడి కార్యకర్తలు,హెల్పర్లు నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం ఎలాంటి చర్యలకు పిలవకపోవడం సంఘ నాయకులు మమత, రాధమ్మలు ఆదివారం చేశారు. తమ పిల్లలను అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు లేకపోవడంతో కేంద్రాలకు విద్యార్థులు తల్లిదండ్రులు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరువేటినగరం వెదురుకుప్పం శ్రీ రంగరాజపురం మండలాలకు చెందిన కార్యకర్తలు,హెల్పర్లు పాల్గొన్నారు.

కోలాహలంగా పాపి రెడ్డి గారి పల్లెలో జల్లికట్టు

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం పాపి రెడ్డి గారి పల్లెలో ఆదివారం జల్లు కట్టు కార్యక్రమాన్ని కోలాహలంగా నిర్వహించారు. గ్రామంలో ఉదయం గ్రామ దేవతకు పూజలు నిర్వహించి పశువులను పరిగెత్తించారు. గ్రామంలో జల్లికట్టు సందర్భంగా పశువులు పట్టుకునేందుకు యువకులు పోటీపడ్డారు. జల్లికట్టును వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు ఆసక్తికరంగా తిలకించారు.

మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర -చిత్తూరు: ఆంధ్రప్రదేశ్ ఆరవ మార్షియల్ ఆర్ట్స్ చాంపియన్షిప్ 2023-2024 స్టేట్ లెవెల్ చాంపియన్ షిప్ ను చిత్తూరులో ఏపీ ఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి ఆదివారం ప్రారంభించారు . చిత్తూరులోని టీటీడీ కల్యాణమండపం లో ఈ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ పోటీల్లో చిత్తుల నిర్వహించడం గొప్ప విషయం అని, అయితే గెలుపు ఓటమి లను క్రీడాకారులు సమానంగా చూడాలన్నారు. నిర్వాహకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

మంచినీటి సరఫరాలో మున్సిపల్ అధికారులు విఫలం

ఏఐటీయూసీ నాయకుల ఆగ్రహం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలో మంచినీటి సరఫరా నిర్వహణ ఘోరంగా ఉందని ఏఐటీయూసీ నాయుకులు ఎంబేటి చంద్రయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం గూడూరు కటకరాజ వీధిలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గూడూరు పట్టణంలో గత ముడు రోజులుగా మంచినీటి సరఫరా లేదన్నారు. సోమవారం క్రిస్మస్ పండుగ అయినప్పటికీ మంచినీటి సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని మున్సిపల్ కమిషనర్ ప్రకటించారన్నారు. కండలేరు క్రీక్ వద్ద 160 కేవీ ట్రాన్స్ ఫార్మర్ మరమ్మతులు ఎన్ని రోజులు నిర్వహిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యావసరం అయిన నీటి పంపింగ్ లో ప్రత్యామ్నాయ ట్రాన్స్ ఫార్మర్ ఎందుకు ఏర్పాటు చేసుకోలేదని ప్రశ్నించారు. పండుగల సమయాల్లో సరఫరా వరుసగా మూడు రోజులపాటు లేకపోవడం ఏమిటని, కమిషనర్ అసలు పనిచేస్తున్నట్లు లేదని అసహనం వ్యక్తం చేశారు. వెంటనే యుద్ధ ప్రాతిపదికన మంచినీటి సౌకర్యం కల్పించని పక్షంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట పటషటణ ప్రజలతో కలిసి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు సీహెచ్. ప్రభాకర్, సీవీఆర్. కుమార్, జీ. శశి కుమార్, కే. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

తాళమ్మ ఆలయ అభివృద్ధికి కృషి :అడ్ హక్ కమిటీ ఛైర్మన్

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణ శివారులోని గ్రామ దేవత శ్రీ తాళమ్మ దేవస్థానంలో ఆదివారం ఆలయ కమిటీ సభ్యులు సమావేశమయ్యారు. గౌరవ సలహాదారులు తిరకాల నాగయ్య గౌడ్, అన్నం రఘు రామయ్య గౌడ్, పంది ధనుంజయ్ గౌడ్ ల అధ్యక్షతన నూతన అడ్ హక్ కమిటిని ఎన్నుకున్నారు. కోసం. కమిటి సభ్యులుగా చిట్టెం శ్రీనివాసులు గౌడ్, రఘురామ్ గౌడ్ మూలం రామమోహన్ గౌడ్,మూలం మస్తానయ్య గౌడ్, తాత సునీల్ గౌడ్, అన్నం మురళి గౌడ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ తాళమ్మ దేవస్థానంలో వెలిసి ఉన్న గంగమ్మ దేవాలయం పూర్తిగా దెబ్బతినడంతో పెద్దలు మారుబోయిన సుబ్బరావు గౌడ్ సహకారంతో గంగమ్మ దేవస్థానం నిర్మాణం కొరకు ఆసక్తిని కనబరచడంతో సుబ్బారావును నూతన అడహక్ కమిటి సభ్యులను సన్మానం చేశారు..దేవస్థానం బాధ్యత, ఉత్సవ నిర్వహణ నూతన అడహక్ కమిటి సభ్యుల సమక్షంలో నిర్వహించే విధంగా తీర్మానించారు.

వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బీఎస్పీ కోటి

బీఎస్పీ రాయలసీమ జోన్ కోఆర్డినేటర్లగా తొగురు విజయకుమార్

విశాలాంధ్ర- చిత్తూరు: రానున్న ఎన్నికల్లో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బీఎస్పీ అభ్యర్థులు పోటీ చేయనున్నట్లు ఆ పార్టీ రాయలసీమ కోఆర్డినేటర్ రిటైర్డ్ సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ విజయ కుమార్, రిటైర్డ్ జడ్జ్ పెనుమూరు గుర్రప్ప తెలిపారు. ఆదివారం స్థానిక చిత్తూరు ప్రెస్ క్లబ్ బీఎస్పీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు రాజకీయ అధికారంలోకి వచ్చినప్పుడే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తి కి న్యాయం జరుగుతుందన్నారు. నేటి రాజకీయ పరిస్థితుల్లో పేద బడుగు,బలహీన, అణగారిన వర్గాల కోసం బీఎస్పీ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో రాజకీయ చైతన్యం తీసుకొస్తూ పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో చిత్తూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేయనున్నట్లు తెలిపారు. బి.సీ అభ్యర్థులను 100 నియోజకవర్గాల్లో పోటీ చేయాలని పార్టీ నిర్ణయించినట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో బీఎస్పీ రాష్ట్ర సెక్రటరీలు ప్రభాకర్ , వేణుగోపాల్రాజు , జిల్లా ఇంఛార్జి భాషధా, అధ్యక్షులు సురేంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ చిత్తూరు అసెంబ్లీ ఇన్చార్జ్ బ్రాహ్మణపల్లి లోకనాథం, చిత్తూరు అసెంబ్లీ అధ్యక్షులు ఉదయ్ కుమార్, పూతలపట్టు అసెంబ్లీ అభ్యర్థి కాణిపాకం నాగేశ్వరావు లతోపాటు జిల్లా వ్యాప్తంగా పలువురు బిఎస్పి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రైలు కింద పడి వృద్ధురాలి మృతి

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని రైల్వే స్టేషన్ లో ఆదివారం గుర్తు తెలియని 60 ఏళ్ళ మహిళ రైలు కింద పడి మృతి చెందింది. విజయవాడ నుండి చెన్నై వెళ్ళే వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలుకు గూడూరులో స్టాపింగ్ లేదు. అదే రైలుకింద పడి ఆ మహిళ దుర్మరణం చెందింది. మహిళ పట్టాలు దాటుతుండగా ప్రమాదం సంభవించిందా? లేక పట్టాలపై పడుకుని ఆత్మహత్యకు పాల్పడిందా..? అనే అంశంపై పోలీసులు అనుమానిస్తున్నారు. మహిళ మృతి చెందిన విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు అక్కడికి చేరుకుని వివరాలు సేకరించే పనిలో పడ్డారు. మృతురాలి వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో వారు ఆరా తీస్తున్నారు. ఆ మేరకు మృతదేహాన్ని శవ పంచనామా నిమిత్తం గూడూరులోని ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

శ్రీ నాగురయ్య సయ్యద్ ఖాదర్ ఔలియా దర్గాలో అన్నదానం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని సాధుపేట సెంటర్లో వెలిసియున్న శ్రీ నాగురయ్య సయ్యద్ ఖాదర్ ఔలియా దర్గా ప్రాంగణంలో శనివారం రాత్రి గంధ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గంధ మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముస్లిం నాయకులు ఎస్ కే ఎస్దాని, నజీర్ భాష, షబ్బీర్, అన్వర్ భాష, కాలేషా, బిక్కు సాహెబ్, ఆటో రఫీ, చాన్ భాష, మస్తాన్, మురళి, తిరుపతి జిల్లా బీసీ సెల్ కన్వీనర్ బట్టా గోపి యాదవ్, రెండవ వార్డు వైఎస్ఆర్సిపి కన్వీనర్ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శబరిమల పాదయాత్ర

విశాలాంధ్ర - చౌడేపల్లి : కర్నూలు జిల్లా,బ్రహ్మంగారి మఠం నుండి శబరి మలకు పాదయాత్ర చేస్తున్నాడు.ఆయన బ్రహ్మంగారి మఠం నుండి చౌడేపల్లి చేరుకోవడానికి ఐదురోజులు పట్టింది.ఈ సందర్భంగా పాదయాత్ర చేస్తున్నటువంటి స్వామిని విశాలాంధ్ర న్యూస్ కంట్రిబ్యూటర్ వివరాలు తెలుసుకోవడం జరిగింది.అనంతపురం జిల్లా,ఉరవకొండ మండలం పొట్టిపాడు గ్రామానికి చెందిన ప్రభాకర్ అయ్యప్ప స్వామి పైన అమితమైన భక్తితో ఇప్పటికి 17 సార్లు అయ్యప్ప మాలధరించి పెద్దపాదం నడుస్తున్నాడు.

'ఆడుదాం ఆంధ్ర'తో ప్రతిభకు ఉజ్వల భవిష్యత్తు

-ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఆడుదాం ఆంధ్రతో ప్రతిభకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా ఆదివారం శ్రీకాళహస్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణ నుంచి 2కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమం యువతకు మంచి అవకాశం అన్నారు. ప్రస్తుతం యువతలో దేహ ధారుఢ్యం సరిగా ఉండడం లేదన్నారు. ప్రతి ఒక్కరికీ ఇది ఒక చక్కటి అవకాశం అన్నారు. ఆడుదాం ఆంధ్ర రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద క్రీడా సంబరం అన్నారు. గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని యువ క్రీడాకారులందరూ ఉపయోగించుకొని మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, పురపాలక సంఘం కమిషనరు ముప్పాళ్ల రమేష్ బాబు, వైసీపీ పట్టణ అధ్యక్షుడు పగడాల రాజు, ముత్యాల పార్థసారథి, ధర్మకర్తల మండలి సభ్యులు మున్నారాయల్, బుల్లెట్ జయశ్యాం, మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ లక్కమనేని కృష్ణ, తిరుకాల మల్లికార్జున గౌడ్, రాము గుప్తా,ఆర్కాడు శంకర్, మాధవయ్య, శివారెడ్డి, ఫజల్, రుష్యేంద్ర మణి, ఆర్కడు హేమంత్, సురేష్, బాబు, మునికృష్ణారెడ్డి, పసల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏ పీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర -చిత్తూరు: ఏ పీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం 71 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చిత్తూర్ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ఆవరణంలో ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ మాజీ సీనియర్ నాయకులు సౌందర్ రాజన్ జండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏ పీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.బాలరాజు నాయుడు మాట్లాడుతూ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ చరిత్ర ను యూనియన్ వైద్యుద్యోగులకు చేసిన పోరాటాన్ని ఈ సందర్భంగా వైద్య ఉద్యోగులకు వివరించారు వైద్య ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ నాయకత్వంలో ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాజీలేని పోరాటం నిర్వహిస్తుందని తెలిపారు .71వ ఏ.పి మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఏఐటీ యూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ .నాగరాజు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి టి .కోదండయ్యలు మాట్లాడుతూ యూనియన్ గత 71సంవత్సరాలుగా రాష్ట్రంలోని ఆసుపత్రిలోని వివిధ కేటగిరీలో కిందిస్థాయి నుండి పై స్థాయి వరకు పని చేస్తున్న వైద్య ఉద్యోగులు ఎదురుకుంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసి విజయం సాధించిన ఘనత ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కి దక్కిందన్నారు. ఏ.పీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నిస్వార్థంగా రాజీలేని పోరాటాలు చేసిందని, చేస్తున్నదని కొనియాడారు .భవిష్యత్తులో కూడా వైద్యుత్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై కాకుండా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటానికి సన్నద్ధం కావాలని వైద్య ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ , కార్యదర్శి రాధా, నర్సింగ్ సూపర్డెంట్ బేబీ, మలమాంబ, సిస్టర్స్, ల్యాబ్ టెక్నీషియన్లు ,ఏ పీ మెడికల్ ఎంప్లాయిస్ అండ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శంకర్, ఉపాధ్యక్షులు రాజారామ్ , సుబ్బు,సుందర్ రాజ్ నాలుగో తరగతి వైద్య ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులు, సెక్యూరిటీ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యం నిర్మాణమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్యం:కోటా ఆనంద్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: గ్రామ స్వరాజ్య నిర్మాణమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్యమని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ చెప్పారు. శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట మండలాలలో గుంటక్రిందపల్లి, మద్దిలేడు, తాటిపర్తి, బసవయ్యపాలెం, రాజులపాలెం, పంగూరు, మామండూరు పంచాయతీల్లో ఆదివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాలు ఆయా శాఖల అధికారులు, లబ్ధిదారులతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ... ప్రతి కుటుంబ ఆర్థిక పరిస్థితి అభివృద్ధి కోసం, ఆరోగ్య రక్షణ కోసం, వారి అవసరాలు తీర్చాలనే ధ్యేయంతో ప్రధాని నరేంద్ర మోదీ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించాలని నిర్ణయించారన్నారు. అనంతరం సంక్షేమ పథకాల లబ్ధిదారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ, అసెంబ్లీ పార్టీ కో- కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యంరెడ్డి, నియోజకవర్గ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ సెంజిగరం వెంకట రమణయ్య, రాష్ట్ర మహిళామోర్చా కార్యదర్శి చాగణం శైలజ, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, కునాటి నాగరాజు, వేడం కృష్ణయ్య, ధర్మారెడ్డి బొబ్బిలిరెడ్డి, మాజీ జిల్లా కార్యదర్శి లింగారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఈగల బాలాజీ, జిల్లా కిసాన్ ఉపాధ్యక్షులు కందాటి సుబ్బరామిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు ఆర్కాడు వంశీ, ఆవుల రాజశేఖర్ రెడ్డి, గుండ్రజుకుప్పం సుబ్రమణ్యం, కందాటి మునిరాజ, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు చొక్కాని రమేష్, దళితమోర్చా నాయకులు కె. వాసు, మోదుగుల నాగరాజు, ధర్మయ్య యాదవ్, రామిరెడ్డి, సుందర్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - గూడూరు : సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని జిల్లా ప్రజలకు ఆ పార్టీ తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 1925 డిసెంబర్ 26న లక్నోలో సీపీఐ ఆవిర్భవించిందన్నారు. అప్పటినుండి పేద ప్రజల పక్షాన ఉంటూ అలుపెరుగని పోరాటాలు చేసిందన్నారు. గూడూరు పట్టణంలో మంగళవారం నిర్వహించే ఆవిర్భావ దినోత్సవంలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, రైతు సంఘం జిల్లా నాయకులు సీవీఆర్. కుమార్, ఏఐటీయూసీ నాయకులు ఎంబేటి చంద్రయ్య, కే. నారాయణ, శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మదర్ థెరిసా విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర - గంగవరం : మదర్ థెరిసా డిగ్రీ కళాశాల విద్యార్థులు డిగ్రీ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. కళాశాలలో చదువుతున్న బీబీఏ, బీఎస్సీ, బీకామ్ విద్యార్థులు ఫలితాల్లో యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించారు.జ్యోతి 9.37, అయేషా 9.13,జ్యోతి 9.25, నెత్రిక 8.92,ధరణి 8.89,కళాశాలకు చెందిన 179మంది డిష్టింగషన్ లో 99మంది మొదటి శ్రేణిలో ఫలితం సాధించి నట్లు కరెస్పాండ్ రవీంద్రబాబు తెలిపారు. కళాశాల యాజమాన్యం రాజేంద్ర రెడ్డి, సునీల్, ప్రిన్సిపాల్ మధుసూదన్ రావు విద్యార్థులను అభినందించారు.

ముక్కంటి సేవలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని ఆదివారం ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏవీ శేష సాయి దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కేఎస్ రామారావు ఈయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

ఉత్తమ జర్నలిస్టు పురస్కారాన్ని అందుకున్న

విశాలాంధ్ర బ్యూరో ఇంచార్జ్ డాక్టర్ ఎం. ప్రసాద్

విశాలాంధ్ర - తిరుపతి : ఒక మనిషి అది ఏ వృత్తిలో వుంటున్నా ప్రవృత్తిగా ఒక మంచి వ్యాపకాన్ని పెట్టుకోవడం వల్ల మానసిక ఆరోగ్యం చేకూరుతుం దని ప్రముఖ రచయిత, జర్నలిస్ట్ నామిని సుబ్రమణ్యం నాయుడు అన్నాడు. ఆదివారం ఉదయం తిరుపతి ఆఫీసర్స్ క్లబ్ లో ధర్మయ్య ఫౌండేషన్ ప్రదానం చేసిన ప్రతిభా పురస్కారాల సభలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ఆయన అందరూ సాహిత్య సృజనే చేయనవసరం లేదనీ కొందరు పక్షి శాస్త్రవేత్త సలీం ఆలీ లాగా పక్షుల మీద ఆసక్తి పెంపొదిం చుకునీ,ఇంకొందరు మంగళం పల్లి బాలమురళీ పాటలు వింటూ మన సులను రంజింప చేసుకోవచ్చని అన్నారు. సంఘసేవతో తిరుపతి థెరిసాగా పేరు పొందిన జి. సుజాత విశిష్ట అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ మహనీయుల జీవితాలను మనం మార్గదర్శంగా స్వీకరించాలని చెప్పారు. అనంతరం అడిగోపుల వెంకటరత్నం, తిరువాయపాటి రాజగో పాల్, వి. ప్రతిమలకు సాహిత్య పురస్కారాలను, డి. ఉదయ్ కుమార్,ఎం. ఆదిశేషు, ఎం. ప్రసాద్ లకు పాత్రికేయ పురస్కారాలను, పాములుపట్టే భాస్కం నాయు డుకు సామాజిక సేవ, ముంగర శశిధర్ రాజుకు భాషా సేవ, తిరుపతి కిరణ్ కు సాహిత్య సేవ పురస్కారాలను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఫౌండషన్ వ్యవస్థా పకులు ఎన్. ధర్మయ్య, రంగస్థలకళాకారులు బొందు రామచంద్రా రెడ్డి,శాంబోల హరి, బి. ఎన్. రెడ్డి, విజయకుమార్,సాహితీ సంస్థల ప్రతినిధులుసాకం నాగరాజ, గార్లపాటి దామోదర్ నాయుడు,గంగవరంశ్రీదేవి,టెంకాయల దామోదరం,కోటేశ్వరరావు, యువశ్రీ మురళీ,పేరూరు బాలసుబ్రమణ్యం, వాకాప్రసాద్, ఎం. చంద్రారెడ్డి పాత్రికేయులు నరేంద్ర, చంద్ర శేఖర్ నాయుడు, కృష్ణయ్య, హరిబాబు, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు నుంచి ఎన్నికల్లో తలపడతా : డీ కె శ్రీనివాస్

విశాలాంధ్ర- చిత్తూరు : 2024 లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తూరు బరిలో ఉంటానని చిత్తూరు మాజీ ఎంపీ దివంగత నేత డీకే ఆదికేశవ నాయుడు తనయుడు డీకే శ్రీనివాస్ వెల్లడించారు. ఆదివారం అయిన చిత్తూరులో మీడియాతో మాట్లాడుతూ తనను అనేక పార్టీలు ఆహ్వానిస్తున్నాయని తెలిపారు.అందరితో చర్చించిన తర్వాతనే ఏ పార్టీలో కొనసాగాల అన్న అంశంపై ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని వివరించారు. వచ్చే ఎన్నికల్లో చిత్తూరు నుంచి తాను ఎన్నికల బరిలో ఉంటానని స్పష్టం చేశారు . ఆదివారం ఆయన చిత్తూరులో పలువురు టిడిపి జనసేన నేతలు కలిసి చర్చించారు. గత కొంతకాలంగా డీకే ఆదికేశవ నాయుడు కుటుంబ సభ్యులు ఎన్నికల బరిలో ఉంటారా ఉండరా అన్న సందిగ్ధతకు తెరపడింది.ఆయనను కలిసిన టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు డీకే శ్రీనివాస్ మాట్లాడిన విధానం బట్టి టిడిపి అభ్యర్థిగా చిత్తూరులో బరిలో ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి.